జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 250 విశాఖపట్నం | బుధవారం 10 మే 2023 | 8 పేజీలు | వెల : 5.00

## సమస్యల పరిష్కారం కోసమే...

# 'జగనన్నకు చెబుదాం'

### 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని ప్రారంభించిన సిఎం వైఎస్.జగన్




అమరావతి : 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని సిఎం వైఎస్.జగన్ మంగళవారం ఉదయం తన క్యాంపు కార్యాలయం నుంచి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా 1902 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేశారు. సంతృప్తి స్థాయిలో వినతులను పరిష్కరించే లక్ష్యంగా ప్రజలకు నిర్ణీత గడువులోగా నాణ్యమైన ప్రభుత్వ సేవలందించే ఉద్దేశంతో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం వైఎస్.జగన్ మాట్లాడుతూ ... వ్యవస్థలో మార్పు తీసుకొచ్చేందుకు 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. గత ప్రభుత్వ పాలనలో లంచాలు, వివక్ష ఉండేవని, టిడిపి హయాంలో ఇళ్ల పట్టాలు ఇచ్చిన దాఖలాలు కూడా లేవని విమర్శించారు. వారి పార్టీకి చెందిన వ్యక్తులకు మాత్రమే సంక్షేమ పథకాలు ఇచ్చేవారని దుయ్యబట్టారు, తన పాదయాత్రలో ప్రజల సమస్యలను గమనించానని, పార్టీలకు అతీతంగా ప్రజలకు పథకాలు అందాలని సిఎం చెప్పారు. టోల్ ఫ్రీ నెంబర్-1902కు కాల్ చేస్తే సమస్యకు పరిష్కారం అందుతుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఇది మంచి వేదిక అవుతుందని సిఎం ఆశించారు. ప్రభుత్వ సేవలను పొందడంలో అడ్డంకులకు ఈ పరిష్కారం ఏర్పాటయ్యిందన్నారు. ప్రజలకు సేవ అందించేందుకే తాను ఈ స్థానంలో ఉన్నానని చెప్పారు. ఫిర్యాదు నమోదు చేసిన వెంటనే వైఎస్సార్ ఐటీ కేటాయింపు చేస్తుందని, ఐవీఆర్ఎస్, ఎస్ఎంఎస్ ద్వారా ఫిర్యాదు స్టేటస్ అందుతుందని, ప్రత్యక్షంగా సిఎం కార్యాలయం పర్యవేక్షిస్తుందని, అధికారులంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతారని తెలిపారు. స్పందన ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నామన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. పరిపాలనలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నామన్నారు. ప్రజలకు పాలన మరింత చేరువయ్యే దిశగా చర్యలు చేపట్టామని జగన్ వివరించారు.

## దేశాభివృద్ధి కోరే

# ప్రతీ ఒక్కరు బహుజనులే...

### అంబేద్కర్ ను ఓట్లు కురిపించే ఐకాన్ గా మార్చుకునేందుకు పాలకవర్గాల ప్రయత్నం...

### కేంద్రరాష్ట్రప్రభుత్వాలకు బహుజనులపై ఉన్న నిజమైన ప్రేమ ఎంత?

### స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్ళైనా మారని పాలకవర్గాల తీరు...

### పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదు నడిబొడ్డున డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 ఫీట్ల ఎత్తు విగ్రహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయటాన్ని స్వాగతిస్తున్నామన్నారు జాతీయ కన్వీనర్ పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ కటికల. శివ భాగ్యారావు.

(మిగతా 2లో..)

Invitation
Master keyTV Channel
మాస్టర్ కీ టీవీ
Jai B Bhoomi News Channel Limited
CIN NO: U74999TG2018PLC128263
GENERAL BODY MEETING
14 May 2023
3.00 pm
Address:
Alluri Seetaramaraju Vignana Kendram
Door No. 29-13-13, Lalita colony,
Daba Garden,Visakhapatnam
Agenda
Electing Board of Directors
DR. K. SIVA BHAGYA RAO IRS-vrs
Chairman Master key tv channel
For Details:
1) P.R. GANDHI - 9392256968, 2) S. SURYANARAYANA - 9246663046

## అవినీతి కేసులో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అరెస్ట్



ఇస్లామాబాద్ : పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌ను అవినీతి కేసులో పారామిలటరీ బలగాలు మంగళవారం అరెస్టు చేశాయి. ఈ మేరకు సమాచారాన్ని పాకిస్తాన్ లోకల్ జియో టివి ఛానెల్ తెలిపింది. ఖాదిరి ట్రస్ట్ కేసులో ఇమ్రాన్‌ఖాన్‌ని పారామిలిటరీ బలగాలు అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది. మంగళవారం ఇస్లామాబాద్ హైకోర్టుకు చేరుకున్న ఇమ్రాన్‌ఖాన్ కారును పారామిలటరీ బలగాలు చుట్టుముట్టి, అతడిని అదుపులోకి తీసుకున్నారని, ఇమ్రాన్ తరపు న్యాయవాదిని రేంజర్లు తీవ్రంగా గాయపరిచారని ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పాకిస్తాన్ తెహ్రీక్ ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) నేత ఫవాద్ చౌదరి ట్వీట్ చేశారు. ఇమ్రాన్ ఖాన్ అరెస్టు చేయడంతో.. దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిటిఐ పార్టీ పిలుపునిచ్చిందని ఫవాద్ చౌదరి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కాగా, పాక్ మాజీ ప్రధాని ఖాదిరి ట్రస్ట్ కేసులో అరెస్టు అయినట్లు ఇస్లామాబాద్ పోలీసులు ట్వీట్ చేశారు. (ఖాదిరి ట్రస్ట్‌కు కేటాయించిన బహ్రియా టౌన్‌లో రూ. 530 మిలియన్ల విలువైన భూమిని, పిటిఐ ఛైర్మన్ ఇమ్రాన్ ఖాన్, అతని భార్య సొంతం చేసుకున్నారనే ఆరోపణలకు సంబంధించి) మంగళవారం ఇమ్రాన్‌ఖాన్‌ను పారామిలిటరీ బలగాలు అదుపులోకి తీసుకునే సమయంలో ఇస్లామాబాద్ హైకోర్టు ఆవరణలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో ఇమ్రాన్ తరపు న్యాయవాది తీవ్రంగా గాయపడ్డారు. ఆయన చొక్కా రక్తంతో తడిసింది. న్యాయవాది గాయపడిన వీడియోను పిటిఐ పార్టీ తన అధికార ట్విట్టర్ ఖాతా నుంచి షేర్ చేసింది. ఈ వీడియోకు 'మన ప్రజాస్వామ్యానికి, దేశానికి బ్లాక్ డే' అని జోడించింది.



## ఇజ్రాయెల్ సైన్యం బాంబుదాడిలో 10 మంది మృతి

గాజా : గాజాలో పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ కమాండర్ల నివాసాలను లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులకు పాల్పడినట్లు మంగళవారం ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. దీంతో పదిమంది పాలస్తీనీయులు మృతి చెందారు. ఈ మేరకు సమాచారాన్ని పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వశాఖ వెల్లడించింది. అలాగే నిర్దేశించబడని సంఖ్యలో మరికొంతమందికి గాయాలయ్యాయని పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వశాఖ మంగళవారం వెల్లడించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. గాజా, రఫాహ్ లో రెండు రెసెడెన్షియల్ అపార్ట్‌మెంట్లను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ సైన్యం వైమానిక దాడులకు పాల్పడినట్లు ఆల్‌జజీరా మీడియా ప్రతినిధి ఒకరు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో పేలుడు శబ్దాలు వినిపించాయని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ పట్టణంలోనూ.. అలాగే గాజా బోర్డర్‌కి సమీపంలో ఉన్న రఫాహ్ లో ఉన్న ముగ్గురు సీనియర్ ఇస్లామిక్ జిహాద్‌గ్రూప్ కమాండర్ల నివాసాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ సైన్యం బాంబుదాడికి పాల్పడినట్లు మీడియావర్గాలు పేర్కొన్నాయి. కాగా, గత వారం పాలస్తీనాకు చెందిన ఇస్లామిక్ జీహాద్ నేత జాడర్ అద్నాన్ ఇజ్రాయెల్ కస్టడీలో మృతి చెందాడు. ఇజ్రాయెల్ సైన్యం చర్యకు వ్యతిరేకంగా.. పాలస్తీనా ఇజ్రాయెల్ లక్ష్యంగా రాకెట్ దాడులు చేసింది.

## గుజరాత్ నుంచి 40,000 మంది మహిళల అదృశ్యం..

### మోదీ, అమిత్ షా లక్ష్యంగా శివసేన ఫైర్



ముంబై : గుజరాత్ నుంచి ఐదేండ్లుగా 40,000 మంది మహిళలు అదృశ్యమయ్యారన్న నివేదికల నేపధ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా లక్ష్యంగా ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) విమర్శలు గుప్పించింది. జాతీయ నేర గణాంకాల బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) డేటా ఆధారంగా సేన పత్రిక సామ్నా సంపాదకీయం కాషాయ పార్టీ అగ్రనేతలపై మండిపడింది. మానవ అక్రమ రవాణాలో మహిళలు చిక్కుకుపోవడం తీవ్రమైన విషయం కాగా, మోదీ భక్తులు ఇంకా గుజరాత్ మోడల్ గురించి భజన చేస్తున్నారని సామ్నా సంపాదకీయం ఆక్షేపించింది. కశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ వంటి సినిమాలు కాకుండా గుజరాత్‌లో అదృశ్యమవుతున్న మహిళలు, బాలికల గురించి ఫిల్మ్ మేకర్ వివేక్ అగ్నిహోత్రి గుజరాత్ ఫైల్స్ సినిమా తీయాలని ఎడిటోరియల్ పేర్కొంది. మహారాష్ట్రలోనూ అదృశ్యమవుతున్న మహిళల సంఖ్య ఆందోళన రేకెత్తిస్తోందని తెలిపింది. రోజూ 70 మంది సగటున రాష్ట్రం నుంచి మహిళలు గల్లంతవుతున్నారని, గత మూడు నెలలుగా ఏకంగా ఐదు వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని గణాంకాలు వెల్లడించాయని పేర్కొంది. రాష్ట్రం నుంచి మహిళలు అదృశ్యమవుతుంటే షిండే-ఫడ్నవీస్ సర్కార్ ఏం చేస్తోందని సామ్నా ఎడిటోరియల్ నిలదీసింది. గుజరాత్, మహారాష్ట్రలో పేద, అణగారిన వర్గాల మహిళల సమస్యలను పరిష్కరించకుండా ఇరు ప్రభుత్వాలు బజరంగ్ బలి, హనుమాన్ చాలీసా, మత మార్పిళ్ల వంటి అంశాలను లేవనెత్తుతున్నాయని ఆరోపించింది.

మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్టాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

## ఆకస్మిక తనిఖీ చేసిన ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు



విజయవాడ: ప్రజాపాలన ప్రతినిధి: కనకదుర్గ నగర్, మహా మండపం నందు పలు ప్రదేశాల్లో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు ఆకస్మిక తనిఖీ చేసి శానిటేషన్ శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం కొండపైన బాలాలయం వద్ద ప్రసాదం కౌంటర్ తనిఖీ చేసి పులిహార ప్రసాదం భక్తులకు ప్రసాదము తయారీ కేంద్రం సిబ్బంది తో మాట్లాడి పులిహారని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని చైర్మన్ గారు సూచించారు. ఇకపై ప్రతిరోజూ చైర్మన్ స్వయంగా కౌంటర్లో తనిఖీ చేయునని చైర్మన్ కర్నాటి రాంబాబు గారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పట్టణంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ జయరాం



నందిగామ ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ పరిధిలో 05వ వార్డు నందు ది.09-05-2023 వ తేదీన మంగళవారం రోజున మున్సిపల్ కమిషనర్ జయరాం పర్యటించారు. పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలని, చెత్తను వేరు చేసి తమ సిబ్బందికి విధిగా అందజేయాలని కోరారు. వార్డులోని మెయిన్ రోడ్ల పై వేస్తున్న, చెత్త, మట్టి కుప్పలు వేస్తున్న వారిపై అపరాధ రుసుము విధించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. వార్డుల వారిగా సచివాలయ ఉద్యోగులు ప్లాస్టిక్ నివారణకు తనిఖీలు చేస్తూ అపరాధ రుసుము విధించాలని సచివాలయ సిబ్బందికి తెలియజేశారు. ప్లాస్టిక్ విక్రయాలు చేస్తున్న వ్యాపారస్థులను గుర్తించి వారి వ్యాపార లైసెన్స్ రద్దు చేయవలసినదిగా తెలిపారు. మెయిన్ రోడ్లతోపాటు, అంతర్గత రోడ్లు విధిగా నిర్ణిత సమయాలలోనే బ్రషింగ్ జరగాలని తెలిపారు. ఈ సందర్భంగా వార్డులో జరుగుచున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమములో వార్డు ఇంచార్జ్ మురళి గారు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి కోరే ప్రతీ ఒక్కరు బహుజనులే...

(మొదటి పేజీ తరువాయి)

పార్స్ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం అని పేరు పెట్టడం అంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వళ్ళనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అనే వాస్తవాన్ని గుర్తించి, అంబేద్కర్ కు తగిన న్యాయం చేసినట్టుగా ఉందన్నారు. సచివాలయానికి ఎదురుగా తెలంగాణ అమరవీరుల స్థూపం నిర్మిస్తున్నారని,గతంలోనే ట్యాంక్ బండ్ హుస్సేన్ సాగర్ లో గౌతమ బుద్ధ విగ్రహాన్ని ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తుకు చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణంలో కూడా అంబేద్కర్ భారీ విగ్రహాన్ని వైయస్సార్ సిపి ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. భారతదేశ రాజధాని ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం నిర్మిస్తున్న నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి అనే ప్రచారం, ఆందోళన దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు.

ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో పాలకవర్గాలు అంబేద్కర్ ను ఓట్లు కురిపించే ఐకాన్ గా మార్చుకుంటున్నారన్నారు. బిజెపి గతంలో రాముని పేరుతో ఓట్ల రాజకీయం చేసిందని,ఇప్పుడు కర్ణాటకలో జై భజరంగబలి అనే పేరుతో ఓట్ల రాజకీయం చేస్తుందని తెలిపారు. బీజేపీతో పాటు దేశంలోనే అనేక రాజకీయ పార్టీలు అంబేద్కర్ పేరును తమ ఓట్ల ప్రచారానికి వాడుకుంటున్నారన్నారు. ఈ పార్టీలకు గాని నాయకులకు గాని నిజంగా దళితులపైన, బహుజనుల పైన ప్రేమ ఎంత? ఈ వర్గాల ప్రజలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వాలకు ఉందా? అని శివ భాగ్యారావు ప్రశ్నించారు. వాస్తవాలు పరిశీలించినప్పుడు బిజెపి, టిఆర్ఎస్ , వైసిపి లకు బహుజన వర్గాల ఓట్లపై ఉన్న ప్రేమ ఆ ప్రజల ఆర్థిక, సామాజిక, స్థితిగతులను పెంచడంలో ఈ పార్టీలకు ఎంత మాత్రం ప్రేమ లేదని శివభాగ్యారావు విమర్శించారు. దేశాభివృద్ధి కోరే బహుజనులందరూ ఐక్యమై పూలే అంబేద్కర్ బాటలో పయనించాలని, ఆర్థిక సమానత్వం వచ్చి ప్రజల్లో పేద, ధనిక తారతమ్యాలు పోవాలని ఆయన కోరారు.స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అయినా ఇంకా పాలకవర్గాల తీరు మారలేదని,బహుజన వర్గాలకు రాజ్యాధికారం లేకుండా న్యాయం జరగదని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఏనాడో తెలియజేశారన్నారు. దాన్ని గుర్తుంచుకొని ఆ వైపు ప్రయాణం చేయాలనీ , అందుకోసం పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి పనిచేస్తుందని డాక్టర్ కె. శివ భాగ్య రావు ప్రకటించారు.

## బాలినేని ని కలిసిన యువ నేతలు



కనిగిరి :ప్రజాపాలన ప్రతినిధి: ప్రకాశం జిల్లా సీనియర్ వైకాపా నాయకులు, మాజీ మంత్రివర్యులు, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులు రెడ్డి ని మంగళవారం హైదరాబాదు లోని బాలినేని నివాసంలో జిల్లాలోని యువ నేతలు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, కరణం వెంకటేష్, శిద్దా సుధీర్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో వారి యొక్క నియోజకవర్గాల సమస్యలపై బాలినేని చర్చించారు. నియోజకవర్గాలలో జరుగుతున్న పలు కీలకమైన అంశాలు, కార్యకర్తల మనోభావాలు, రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎటువంటి కార్యచరణ, ప్రణాళికలు తదితర అంశాలు చర్చకు వచ్చినాయి అని దారపనేని చంద్రశేఖర్ తెలిపారు. చర్చలలో భాగంగా బాలినేని ప్రణీత్ రెడ్డి పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక







విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : షెడ్యూలు కులాల సంక్షేమం కోసమే కాకుండా మానవ హక్కుల పరిరక్షణ కోసం పోరాడిన ఏకైక వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ అని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో ఏకధాటిగా అంబేద్కర్ గారి మీద అనర్గల ప్రసంగం చేసిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఉమ్మడి రాష్ట్రాల షెడ్యూలు కులాల సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ జె బి రాజు అన్నారు. భారత ప్రభుత్వం గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం విజయవాడ అరండల్ పేట మహాత్మ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అండ్ బాబు జగ్జీవన్ రావ్ భవనంలో జరిగింది ఈ కార్యక్రమానికి షెడ్యూల్ కులాల క్షమా సంఘం అధ్యక్షులు డాక్టర్ గోసాల మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. అతిధిగా హాజరైన డాక్టర్ జె బి రాజు మాట్లాడుతూ జై భీమ్ అనేది దేశవ్యాప్తంగా మంత్రం అయిపోయింది అన్నారు. మనమే కాదు ఎప్పుడూ తన నోటి వెంట ఉచ్చరించని తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఒక నియంత లాంటి వ్యక్తి అయి ఉండి తన నోటి వెంట కూడా ఇప్పుడు జై భీమ్ అనే పదము అసెంబ్లీలో సైతం ఉచ్చరించారు అంటే జై భీమ్ కి ఆ నినాదానికి ఎంతటి ప్రాధాన్యత సంతరించుకుందో అవగతం అవుతుంది అన్నారు. బతికి ఉన్న అంబేద్కర్ కంటే చనిపోయిన అంబేద్కర్ శక్తివంతుడిగా తయారయ్యాడు అని ఆనాటి నేతలు అన్న మాటలు ఒకసారి మనం మననం చేసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. అంబేద్కర్ ప్రభావం ఇప్పుడు ప్రపంచమంతా వ్యాపిస్తుంది అని ఆయన వర్గంగా పుట్టిన వారసులందరూ పోరాటం చేయడం ద్వారానే తమ హక్కులను సాధించుకోవచ్చు అనే విషయాన్ని మర్చిపోకూడదని ఈ సందర్భంగా అన్నారు. పోరాట విధానం ఎప్పటికీ అమలు చేయాలని దృక్పదము షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆవశ్యకతను గుర్తించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1943లోనే ఆ సంఘాన్ని ఏర్పాటు చేయడం ఎంతో దూర దృష్టితో తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గదని అన్నారు. అంబేద్కర్ పోరాట చరిత్ర త్యాగం ఒకరు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది అనే ఉద్దేశంతోనే తాను 14 గంటల పాటు అంబేద్కర్ పై అనర్గళంగా మాట్లాడి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు మీద ప్రపంచ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ను సాధించానని డాక్టర్ జెబి రాజు అన్నారు. ఆ స్ఫూర్తి బాబాసాహెబ్ అంబేద్కర్ నుంచి తనకు వచ్చింది అన్నారు. తనకు తాను ఏ స్ఫూర్తితో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించానో ఆ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకొని దళితుల సంక్షేమం కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. దళితులందరూ ఒక శక్తిగా మారి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు జాతీయావత్తు కృషి చేయాలి అని అన్నారు. దళిత జాతికే కాకుండా దేశంలోని అడుగు వర్గాల వారి అభ్యున్నతికి మరియు మహిళల కోసం ఆయన చేసిన కృషి అంబేద్కర్ ను భారత దేశంలోని ప్రతి ఒక్కరూ ఆయనకు రుణపడి ఉన్నారు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేవలం సంగం అనేది ఉద్యోగులకే పరిమితం కాకుండా అట్టడుగు ప్రజల సంక్షేమం చూసే బాధ్యత వాళ్ళ హక్కులను కాపాడాల్సిన నైతిక అవసరం ప్రతి ఒక్క ఉద్యోగిపై ఉంది అని జేబీ రాజు అన్నారు.నాటి నుంచి దళిత జాతిని చైతన్య పరచాలని చెప్పిన అంబేద్కర్ మాటలనే తాను ఆచరిస్తూ మిగతా వారందరూ కూడా తూచా తప్పకుండా ఆచరించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. పోరాటం చేయకుండా ఏదీ సాధించలేమనే అంబేద్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకొని అదే పోరాటపాటి అమ్మతో కొనసాగుతున్నానని సందర్భంగా గుర్తు చేశారు రాష్ట్రంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉంది అని అన్నారు గ్రూప్ ఇజం ఉండటం సహజం అయితే గ్రూపిజం ద్వారా సంఘాన్ని బలహీనపరచడం అనేది సరైన విధానం కాదు అని తెలిపారు. ఏదైనా ఒక సంఘం బలపడాలి అంటే అందరూ ఐక్యంగా ఉండాలని గ్రూపిజం ద్వారా సంఘం బలహీనపడుతుందని సందర్భంగా అన్నారు. ఇది అంబేద్కర్ స్థాపించిన సమస్త కాబట్టి ప్రతి ఒక్కరు ఐక్యతతో క్రమశిక్షణతో నిబద్ధతతో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘాన్ని ఎప్పటికప్పుడు కాపాడుకుంటూ సంఘపటిష్టత కోసం మరింత కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉంది అని ఈ సందర్భంగా అన్నారు ఈ సమావేశానికి అధ్యక్షత వంచి వహించిన గోసాల మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 280 వేల మంది దళిత ఉద్యోగులు ఉన్నారు అని వారిలో ఒక విజయవాడలోనే పదివేల మంది ఉద్యోగులు ఉండటం విశేషం అన్నారు ప్రతి ఒక్క ఉద్యోగి సంఘంలో చేరితే వారి హక్కుల సాధన సులభతరం అవుతుంది అన్నారు తొలత కుమారి కొండా పల్లవి వెలగపల్లి భవ్య శ్రీ నృత్య కార్యక్రమం చేశారు ముఖ్యఅతిథి జేబీ రాజు ప్రజ్వలన చేశారు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి రాంబాబు సంఘ ప్రతినిధులు కేసిరాజు డాక్టర్ పరమాశివన్ మోజేష్ నాగరాజు ఎం వి ప్రసాద్ తిలక్ బాబ్జి తదితరులు ప్రసంగించారు డాక్టర్ ఎస్ ఎస్ మూర్తి ఎన్నికల అధికారిగా వ్యవహరించగా సమావేశ అనంతరం సంక్షేమ సంఘ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘంతో పాటు ఎన్టీఆర్ కృష్ణా జిల్లాల నూతన కార్యవర్గ ఎన్నికలు కూడా జరిగాయి ఈ కార్యక్రమంలో కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి ప్రకటించడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులుగా డి రత్న ప్రదీప్ ముఖ్య సలహాదారులుగా డాక్టర్ గోసాల మురళీకృష్ణ డాక్టర్ పి పరమశివన్ కోశాధికారిగా జె సురేష్ కుమార్ సహాయ కార్యదర్శిగా ఎస్ షాలేం రాజు ఎస్ శ్రీనివాసరావు ఎం రాంబాబు ఎస్ రామయ్య ఉపాధ్యక్షులుగా ఎం.వి.ప్రసాద్ కే శ్రీనివాసరావు వి రాజన్న కార్యదర్శులుగా బి ఆనంద కుమార్ జే కోమలేశ్వరి వై సురేష్ కే తిలక్ కుమార్ డిప్యూటీ జనరల్ సెక్రటరీలుగా ఏ శామ్యూల్ వర్కింగ్ ప్రెసిడెంట్గా జి నాగరాజు వీరయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి రాజేష్ కనపర్తి రత్నాకర్ సలహాదారులుగా పి అధికారి చింత వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



రైల్వే కోడూరు ప్రజాపాలన ప్రతినిధి: : అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నందు మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈరోజు మధ్యాహ్నం ఒకటవ సచివాలయం పరిధిలోని 17వ వార్డు బాలానగర్ నందు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వారు నుండి వస్తున్న సమస్యలను, వెనతులను స్వీకరిస్తూ సంబంధిత అధికారులతో అప్పటికప్పుడు పరిష్కార దిశగాచర్చిస్తున్న లిప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు లి ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి,వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, సర్పంచ్ శివయ్య,ఉపసర్పంచ్ శివసాయి, ఏపీటీడీసీ డైరెక్టర్ ముందల నాగేంద్ర,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,జెడ్పిటిసి రత్నమ్మ,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్,ఎంపీటీసీ సుబ్రమణ్యం,ఆంజనేయులు, రౌఫ్,లత,వార్డు మెంబర్ కరీముల్లా,ఈఓపిఆర్డీ,నాగార్జున మరియు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షాన టిడిపి పోరాటం



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి: రావులపాలెం.రైతులకు న్యాయం చేయాలని టిడిపి పోరాటం అధిక వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని రాష్ట్ర తెలుగు రైతు ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారురైతులను ఆదుకుని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే రైతుల వద్ద నుంచి నేరుగా ధ్యాన్యం కొనుగోలు చేయాలని రైతులను దోచుకుంటున్న దళారులకు అడ్డుకట్ట వేసి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఆకుల టిడిపి శ్రేణులతో కలిసి వెళ్లి మంగళవారం నాడు రావులపాలెం తహశీల్దార్ ముత్యంజయరావుకు వినతపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అన్ని పంటలు పాడైపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు ప్రభుత్వం స్పందించి తడిసిన ధ్యానం కొనుగోలు చేసి కిట్టుబాటు ధర కల్పించి రైతుల కన్నీళ్ళు తుడవాలని వారికి అండగా నిలచి ఆదుకోవాల్సిన సమయమన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామరావు,యర్రంశెట్టి నాగేశ్వరరావు(బుజ్జి),జక్కంపూడి వెంకటస్వామి,కేతా శ్రీను,మాసాబత్తుల ఆనందరావు,పడాల బుల్లికొండారెడ్డి,బొంతు రాము, గుర్రాల నాగభూషణం, సిద్దిరెడ్డి శ్రీనివాస్,మిరియాల రాము, సిద్ధంశెట్టి సురేష్,గుబ్బల రమణ,సాధనాల సత్యనారాయణ, మానే గోవిందు, వాసంశెట్టి రామకృష్ణ, కట్టా శ్రీను, అత్తిలి వెంకటేశ్వరరావు, వైట్ల ప్రసాద్,కె. అమ్మన్న నాయుడు, శ్రీరామూర్తి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా గోనెమడతల కనకరాజు నియామకం..



రావులపాలెం..ప్రజాపాలన ప్రతినిధి: బీజేపీ జిల్లా కార్యదర్శిగా సీనియర్ రాజకీయ నేత గోనెమడతల కనకరాజు నియామకం అభినందనలు తెలిపిన పలువురు నేతలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని. కొత్తపేట నియోజకవర్గానికి చెందిన గోనెమడతల కనకరాజుని జిల్లా కార్యదర్శిగా పార్టీ అధిష్టానం నియమించింది సోమవారం నాడు జరిగిన పార్టీ కార్యక్రమ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కర్రి చిట్టిబాబు తనను జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ శ్రేణులు మధ్య నియామకం పత్రాన్ని అందజేశారని మంగళవారం నాడు రావులపాలెంలో కనకరాజు తెలియజేశారు తనపై నమ్మకంతో జిల్లాలో పార్టీ బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు, పెద్దలు సోము వీర్రాజు, జిల్లా అధ్యక్షులు కర్రి చిట్టిబాబుకి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ పదవీ రావడానికి సహకరించిన ఐనవిల్లి సత్తిబాబు, తమలంపూడి రామకృష్ణారెడ్డి, సలాది రామకృష్ణ, శిష్టా సూర్య కుటుంబరావు, పాలూరి సత్యానందం పలువురు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులకు కనకరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతీ ఒక్కరు కూడా ముద్దుగా కోనసీమ రాజుగా పిలుచుకునే ఆయన పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమించి కృషి చేసే నిస్వార్థమైన కార్యకర్తగా అందరికి సుపరిచితుడే సౌమ్యుడు అందరివాడు గతంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శిగా పార్టీలో బాధ్యతలు నిర్వహించి ఎన్నో ఏళ్ళుగా పార్టీకి అనేక సేవలందించి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని నూతనంగా ఏర్పాటైనా కోనసీమ జిల్లాలో పార్టీ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన గోనెమడతలను ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నేతలు గంద్రోతు వీరగోవిందరావు,గంధం వీరభద్రరావు,పోనుగుపాటి శ్రీనివాస్, నందం శ్రీలక్ష్మి, సంపతి కనకేశ్వరరావు, మద్దింశెట్టి శ్రీనివాసరావు,కొవ్వూరి సీతారామిరెడ్డి తదితరులు అభినందించారు

## ప్రభుత్వ పాఠశాలల్లో పాస్ పర్సంటేజ్ పడిపోయినా పట్టించుకోరే..!

- అధికారుల నిర్లక్ష్యమా.?, ప్రభుత్వ ఒత్తిడి కారణమా.!?
- దారుణంగా పడిపోయిన ఈపూరుపాలెం బాయ్స్ హైస్కూల్ పాస్ పర్సంటేజ్
- 94.29 టాప్ లో నిలిచిన కేజీబీవీ, మొక్కుబడిగా అధికారుల పర్యవేక్షణ
- గతంలో సరస్వతీ నిలయాలుగా విలసిల్లిన పాఠశాలలు



చీరాల, మే 09, ప్రజాపాలన : గతంలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా, పదో తరగతి పరీక్షా ఫలితాలలో పోటీ పడి, అత్యధిక మార్కులతో పాటు, పాస్ పర్సంటేజ్ సాధించే ప్రభుత్వ పాఠశాలల్లో పాస్ పర్సంటేజ్ ఈ ఏడాది పడిపోయింది. అయినా అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదు. సరస్వతి నిలయంగా పేరు పొందిన ఈపూరుపాలెం బాలుర ఉన్నత పాఠశాల కేవలం 29.58 పాస్ పర్సంటేజ్ సాధించి అట్టడుగున ఉండిపోయింది. గ్రామీణ ప్రాంత బాలికలకు మరో సరస్వతీ నిలయంగా పేరు పొందిన ఈపూరు పాలెం జెడ్పి గర్ల్స్ హైస్కూల్ సైతం కేవలం 55.56 శాతం పాస్ పర్సంటేజ్ మాత్రమే సాధించటం గమనార్హం. చివరికి మున్సిపల్ పరిధిలోని ఎన్ ఆర్ అండ్ పి ఎం హైస్కూల్ సైతం కేవలం 59.30 పాస్ పర్సంటేజ్ సాధించటం బాధాకరం. ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్ సైతం కేవలం 40శాతం పాస్ పర్సంటేజ్ సాధించాయి. మండల స్థాయిలో ర్యాంకులు సాధించే జాంధ్రపేట బి వి అండ్ బి ఎన్ హై స్కూల్ సైతం 47.83 శాతంతో సరిపెట్టడం, విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మిగిలింది. అత్యంత దారుణంగా పాస్ పర్సంటేజ్ పడిపోయి నా, విద్యాశాఖ అధికారులు పున సమీక్షించిన దాఖలాలు కానీ, దిద్దుబాటు చర్యలు గాని నామమాత్రంగానే కనిపిస్తున్నాయి. కేవలం కేజీబీవీ మాత్రమే 94.29 శాతంతో టాప్ లో నిలిచి, ప్రభుత్వ పాఠశాలల పరువును నిలబెట్టే అని చెప్పుకోవచ్చు. ఏపీ మోడల్ స్కూల్ 80.88 శాతం సాధించగా, కస్తూరిబా బాలిక ఉన్నత పాఠశాల 71.43 శాతం పాస్ పర్సంటేజ్ సాధించి, పరవాలేదు అనిపించుకున్నారు.

**విద్యాశాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించాలి**

ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతా ధికారులు దృష్టి సారించి, లోపా లను సవరించి, దిద్దుబాటు చర్యలు చేపడితే, రాబోయే విద్యా సంవత్సరంలో నైనా, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన పరీక్షా ఫలితాలతో పాటు, నూటికి నూరు శాతం కాకపో యినా, మెరుగైన పాస్ పర్సం టేజ్ సాధించే అవకాశం ఉంటుంది.

**అధికారుల నిర్లక్ష్యమా..?, ప్రభుత్వ ఒత్తిడి కారణమా..?**

విద్యాశాఖ అధికారుల పర్య వేక్షణ కరువైందని ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాలు స్పష్టం చేశారు. చీరాల మండలానికి విద్యాశాఖాధికారి ఇన్చార్జి కావటం, మరో మండలాన్ని కూడా చూసు కోవాల్సిరావడంతో, ప్రభుత్వ పాఠశాలలపై పర్యవేక్షణ కరువైందన్న విమర్శలున్నాయి. ఆ పని, ఈ పని పేరిట ప్రభుత్వ ఒత్తిడి కూడా పరోక్షంగా ఉపా ధ్యాయులపై ఉందన్నమాట వాస్తవం.

**సమిష్టి కృషి లేకపోవడం**

అతి దారుణంగా పాస్ పర్సంటేజ్ పడిపోయిన పాఠశాలల్లో, అధికారులు, ఉపాధ్యాయులకు మధ్య, పరస్పర సహకారం, అవగాహన లేకపో వడం, కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను నియంత్రించే ధైర్యం కూడా విద్యాశాఖ అధికారులలో లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

**సందిగ్ధంలో విద్యార్థుల భవిష్యత్తు**

ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను ఏమైనా అడిగేందుకు, లేదా అనేందుకు, వారిపై చర్యలు తీసుకునేందుకు, ఏ కారణం చేతో అధికారులు మిన్నకుండి పోతున్నారు. దీంతో ప్రత్యేకించి కొన్నిచోట్ల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులదే ఇష్టారాజ్యంగా మారింది. ఏది ఏమైతే నేమి విద్యార్థుల భవిష్యత్తు సందిగ్ధంగా మారింది.

**దిద్దుబాటు చర్యలు చేపడతారా.?!**

ఏం జరిగింది?, ఎందుకు పాస్ పర్సంటేజ్ తగ్గింది?, మెరుగైన పాస్ పర్సంటేజ్ పరీక్షా ఫలితాలు రావాలంటే ఏం చేయాలి..? అని, తదితర అంశాలపై, విద్యాశాఖ అధికారులు సమీక్షించాల్సిన అవసరం ఉంది. కనీసం రాబోయే విద్యాసంవత్సరం లోనైనా, మెరుగైన ఫలితాలు, పాస్ పర్సంటేజీ సాధించేందుకు, అధికారులు దిద్దుబాటు చర్యలు చేపడతారో, లేదో, వేచి చూడాల్సిందే.!?

# నిత్యం ప్రజల పక్షం.... ప్రతినిత్యం ప్రజా సంక్షేమం

**నమ్మిన కార్యకర్తలు నేనున్నా... అంటూ భరోసా ఇచ్చే నాయకుడు**

**ప్రజా సేవలో ఒక అడుగు... ప్రజా సంక్షేమనీ కి రెండు అడుగులు**

**పార్టీలకు కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు**

**శత్రువుని సైతం ప్రేమించే మనసున్న మహారాజు ఎమ్మెల్యే డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మే 9 (ప్రజా పాలన ప్రతినిధి): శత్రువుని సైతం ప్రేమించే మనసున్న మహారాజు ఎమ్మెల్యే డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. నిత్యం ప్రజల పక్షాన ఉంటూ ప్రజల సమస్యను తమ సమస్యగా తీసుకొని తక్షణమే పరిష్కరించే ఏకైక నాయకుడు డాక్టర్ గోపిరెడ్డి. పల్నాడు ముఖచిత్రమైన నరసరావుపేట ఎంతోమంది రాజకీయ ఉద్దండులు రాజకీయాలు చేసిన గడ్డ ఒకవైపు తెలుగుదేశం పార్టీ నాయకుడు డాక్టర్ కోడెల శివప్రసాదరావు, మరోవైపు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసు వెంకట కృష్ణారెడ్డి రెండు వర్గాల మధ్య, ఇద్దరి నాయకుల మధ్య స్టార్ లా వెలిగి రాజకీయాల్లో తనదైన స్టైల్ లో రాజకీయాల్లోకి అడుగుపెట్టి మొదటిసారి అత్యధిక మెజార్టీతో నరసరావుపేట అసెంబ్లీ టికెట్లు గెలుచుకున్న ఏకైక నాయకుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి. వారసత్వ రాజకీయాలు, కుటుంబ రాజకీయాలు లేకుండానే మంచి మనసుతో నియోజకవర్గ ప్రజల మనసును దోచుకుని, నేను ఉన్నాను అంటూ భరోసా ఇస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటూ కుల మతాలకు దేవాలయాలకు, ముస్లిం మసీదులకు, చర్చిలకు సొంత నిధులు కేటాయించి వాటి అభివృద్ధికి ఎంతో కృషి చేసిన నాయకుడు డాక్టర్ గోపిరెడ్డి. పేద ప్రజల కు అండగా ఉంటూ ప్రతి సమస్యను చూసి తక్షణమే పరిష్కరిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న నాయకుడు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న విమర్శలకు, ప్రతిపక్ష నాయకుల చేస్తున్న హడావిడి కి నరసరావుపేట నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని సమాధానమంటూ చిరునవ్వుతో సమాధానం చెప్పే నాయకుడు ఎమ్మెల్యే గోపిరెడ్డి. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అడుగులు ముందుకేస్తూ రెండవసారి నరసరావుపేట అసెంబ్లీ టికెట్ తెచ్చుకొని జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నాయకుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి. ఇప్పటికీ ఎప్పటికీ నరసరావుపేట అసెంబ్లీ డాక్టర్ గోపిరెడ్డి అడ్డా అంటూ , 20 24 ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో విజయం సాధించే దిశగా ముందుకు అడుగులు వేస్తున్నాడు. రాష్ట్రంలోనే జగన్ ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని గ్రామాల్లోనూ పట్టణంలోని ప్రతి వార్డులోనూ ఇంటింటికి తిరుగుతూ నవరత్నాల సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ వారి సమస్యలు వింటూ తక్షణమే పరిష్కరిస్తూ ప్రజల మధ్యలో మమేకమై పోతున్న నాయకుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి. ప్రతిపక్షాలు చేస్తున్న తీవ్రమైన విమర్శలకు ఘాటైన సమాధానం చెబుతూ ప్రజల్లో ఉన్న నాయకునికి విమర్శలు తప్పదంటూ ప్రతి విమర్శను లైట్ గా తీసుకొని క్షణం క్షణం ప్రజల సంక్షేమం కొరకు పాటుపడుతున్న నాయకుడు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేత “ శీనన్న “ అని పిలిపించుకొని నరసరావుపేట నియోజకవర్గానికి కోట్ల రూపాయల నిధులు తెప్పించి అభివృద్ధి చేపడుతూ ప్రజా నాయకుడు అని గౌరవం పొందుతున్నాడు. రాష్ట్రంలో రానున్న ఎన్నికలలో అత్యధిక మెజార్టీ తో నరసరావుపేట అసెంబ్లీ టికెట్ ను గెలుపొంది జగనన్నకు కానుక ఇద్దామంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు కార్యకర్తలు కష్టపడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల అభివృద్ధికి ఈ సంక్షేమ పథకాలను ఇచ్చి అభివృద్ధి పొందేలా ప్రతి ఇంటికి ప్రతి గడపకు వెళ్లి అందిస్తున్న ఘనత నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కే దక్కుతుంది. రానున్న 20 24 ఎన్నికలలో హ్యాట్రిక్ కొట్టబోతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి ముందుగా ప్రజలందరూ అడ్వాన్స్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. రానున్న ఎన్నికలలో 50 వేల మెజార్టీతో జిల్లాల్లోని అత్యధిక మెజార్టీ తీసుకువచ్చి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని గెలిపించుకోవాలని నియోజకవర్గం లోని ప్రతి కుటుంబం దేవాలయాల్లోనూ, మసీదుల్లోనూ, చర్చిల్లోను పూజలు, ప్రార్థనలు చేస్తూ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి అండగా ఉంటున్నారు.

# కలెక్టర్ సారు... దళితుల మొర ఆలకించరూ..

**వినుకొండ జగనన్న కాలనీలో “ మాయాజాలం.”**

**దళితులకు ప్రభుత్వం ఇచ్చిన ఇల్లును కూడా మింగేస్తున్నారు.**

**ప్రభుత్వ అధికారుల టాంపరింగ్ చేసి దళారులుగా మారారు.**

**జగనన్న కాలనీలో అగ్రవర్ణాలకు ఒక రూటు దళితులకు ఒకరుటా ?**

**వినుకొండ మునిసిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి .**

**దళితులకు ఇచ్చిన పట్టాలను ట్యాంపరింగ్ చేసి అగ్రవర్ణాలకు కట్టబెడుతున్నారు.**

**మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోదా జాన్ పాల్.**



పల్నాడు జిల్లా. వినుకొండ .మే 9 (ప్రజా పాలన ప్రతినిధి.,)వినుకొండ జగనన్న కాలనీలో దళితులకు ఇచ్చిన పట్టాలను టాంపరింగ్ చేస్తున్న మున్సిపల్ కమిషనర్. న్యాయం చేయండి అంటూ దళితులు వేడుకున్న పట్టించుకోని మున్సిపల్ కమిషనర్. వినుకొండ పట్టణం నాలుగో వార్డుకు చెందిన దాసరి లక్ష్మీదేవి భర్త మునుస్వామి లకు ప్రభుత్వ వారు తమ పేదరికం దృష్టిలో పెట్టుకొని జగనన్న కాలనీలో 3963 ప్లాట్ రెండు రోడ్ల ఫేసింగ్ నెంబర్ను ని కేటాయించడం జరిగింది వీరి ప్రక్కన 3962 ప్లాట్ ని ఆ ప్రాంతం లో నివాసం వుండే వాలంటరీ ధనలక్ష్మి భర్త దానయ్య కి ఇవ్వగా కొన్ని రోజుల తర్వాత పై దాసరి లక్ష్మి దేవి ఆ ప్లాట్ లో బూమి పూజ చేసిన కొన్ని రోజుల తర్వాత వాలంటరీ సచివాలయం లో వారి సహాయం తో 3963 ప్లాట్ నీ ఆక్రమించి ఇల్లు కట్టుకొను చుండగా అడ్డు పడి తదుపరి మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేయుగా విచరిస్తామని చెప్పి ఒరిజనల్ పట్టా తీసుకొని దానిలో నంబర్ ని మార్చి వేరే నంబర్ లో వుంది వెళ్ళమని అవసరమైతే ఎంతోకొంత డబ్బులు ఇస్తామని మాయమాటలు చెప్పసాగాడు .. మంగళవారం మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ మరియు వినుకొండ నియోజకవర్గ కమిటీ వెళ్లి మున్సిపల్ కమిషనర్ కలసి జరిగిన విషయం చెప్పగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిన మున్సిపల్ కమిషనర్ పై రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు జగనన్న కాలనీ పేరిట వేల గృహాలు ఏర్పాటు చేస్తా ఉంటే వాటిలో అవక తవకలు చేస్తూ దళితులకి అందవలసిన పట్టా కాగితాలను ట్యాంపరింగ్ చేసి అగ్రవర్ణాల కట్టబెడుతున్న సచివాలయ సిబ్బందితోపాటు ఒకరోజు పాటు బాధితులు వద్ద నుండి పట్టానట్టు పెట్టుకొని దానిలో ట్యాంపరింగ్ చేసిన కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పై అధికారులకు దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని తెలియజేశారు మున్సిపల్ కమిషనర్ ని కలిసిన వారిలో గుంటూరు జిల్లా అధ్యక్షుడు దారా హేమ ప్రసాద్, మాల మహానాడు పార్లమెంట్ అధ్యక్షులు కోంద్రు విజయ్, నియోజకవర్గం ఇంచార్జ్ కీర్తి పార్టీ వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు కొమ్మతోటి కృప, బాధితులు దాసరి లక్ష్మీదేవి ఆమె భర్త మునిస్వామి నూజెండ్ల మండల అధ్యక్షులు గుడిపూడి యేసు రత్నం , గంటనపాటి నూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఎర్రి పప్పలుగా సంబోధించిన రాష్ట్రమంత్రి తక్షణం రాజీనామా చేయాలి



నూజివీడు, మే 09, ప్రజాపాలన ప్రతినిధి: రైతులను ఎర్రి పప్పలుగా సంబోధించిన రాష్ట్రమంత్రి తక్షణం రాజీనామా చేయాలని నూజివీడు నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, నూజివీడు మండల టిడిపి అధ్యక్షులు ముసునూరు రాజా డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ నూజివీడు తహశీల్దార్ కార్యాలయంలో టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు ఇబ్బందులు పడుతుంటే వారిని అవమానపరిచేలా రాష్ట్ర మంత్రి మాట్లాడం సరైనదికాదన్నారు. భారతదేశం వ్యవసాయక దేశమని రైతులు లేకపోతే అసలు మానవ సమాజమే బ్రతికుండదని గుర్తుంచుకోవాలన్నారు. రైతులపై ఆయన చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని లేకపోతే ఆయన తక్షణం రాజీనామా చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతుకు ఎకరానికి రూ. 50,000 నష్టపరిహారం అందించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అరికోటి సంగీతరావు, మండల తెలుగు రైతు అధ్యక్షులు అక్కినేని బెనర్జీ, మండల క్లస్టర్ ఇన్చార్జి యనమదల సత్యనారాయణ(నాని), అన్నే సురేష్, పర్వతనేని సాయి, కొనకళ్ళ నరసింహారావు, అన్నవరం గ్రామ ఎంపీటీసీ దువ్వూరి వెంకయ్య, వీరమాచినేని సత్యనారాయణ, మందాడ తిరుపతిరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 10, మే 2023

## 'రుణ మార్పిడి' కోసం రణం సాగాలి

వ్యవసాయానికి పెట్టుబడి అత్యంత కీలకం. వడ్డీ లేని, లేదా అతితక్కువ వడ్డీలతో రైతులకు బ్యాంకు రుణాలు అందితే మాత్రమే పంట సాగు ఖర్చులు తగ్గుతాయి. ఎన్.ఎస్.ఎస్.ఒ తాజా నివేదిక ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 91శాతం రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నారు. వీరి సగటు అప్పు రూ. 1,50,000.రైతులకు బ్యాంకులు పంట రుణాలు, అనుబంధ రుణాలు, కాలిక రుణాలు ఇవ్వాలని రిజర్వ్ బ్యాంక్ ఆదేశిస్తున్నది. రైతులు తీసుకునే పంట రుణాలపై వడ్డీ రాయితీ ఇస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్నాయి. ఇందుకు అనుగుణంగా మార్గదర్శకాలు జారీ చేస్తున్నాయి. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ, నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయం కలసి సంయుక్తంగా ప్రతి సంవత్సరం రుణ ప్రణాళికను కూడా విడుదల చేస్తున్నాయి. కానీ జారీ అయిన మార్గదర్శకాల మేరకు బ్యాంకుల నుంచి మెజారిటీ రైతులకు సరిపోను రుణాలు లభించడం లేదు. మెజారిటీ రైతులు నెలకు 3 నుంచి 5 శాతం వడ్డీ రేటుతో ప్రైవేట్ అప్పులు తెచ్చుకుంటున్నారు. ఈ అప్పులపై వడ్డీ తీర్చలేని చాలా రైతు కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయి. గత మూడు దశాబ్దాల కాలంలో వ్యవసాయం గిట్టుబాటు కాక, వేలాది మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. పంట సాగు ఖర్చులు బాగా పెరిగిపోయి, వ్యవసాయం గిట్టుబాటు కాక నష్టపోతున్న రైతులను ప్రైవేట్ అప్పుల అధిక వడ్డీ భారం మరింత కుంగదీస్తున్నది. ఉదాహరణకు నెలకు 3 శాతం వడ్డీ రేటు చొప్పున 2లక్షల రూపాయిల ప్రైవేట్ అప్పు తీసుకొన్న రైతు సంవత్సరానికి చెల్లిస్తున్న వడ్డీ రూ. 72వేలు. ఇంతే అప్పు బ్యాంకు ద్వారా తీసుకొంటే రైతు చెల్లించవలసిన వడ్డీ రూ. 20వేల లోపు మాత్రమే. ఒక రైతుకు బ్యాంకు ద్వారా ప్రతి ఏటా రూ. 2 లక్షల దీర్ఘకాలిక రుణం లభిస్తే రైతు కట్టవలసిన వడ్డీలో కనీసం రూ. 50వేలకు పైగా భారం తగ్గి రైతు కుటుంబం ఆర్థికంగా బాగుపడే అవకాశం ఉంటుంది.ప్రైవేట్ అప్పుల బారిన పడిన రైతులకు మొదటి ప్రాధాన్యతగా దీర్ఘకాలిక రుణాలు మంజూరు చెయ్యాలని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా దేశంలోని అన్ని బ్యాంకులకు 2004 సంవత్సరం నుంచీ ప్రతి ఏటా మార్గదర్శకాలను జారీ చేస్తున్నది. ఇన్ని సంవత్సరాలుగా దేశంలోని ఏ ఒక్క బ్యాంకు కూడా రైతులకు ఇలాంటి 'రుణ మార్పిడి రుణాలు' ఇవ్వలేదు. రైతులకు ఇలాంటి అవకాశం ఉన్నదనే విషయం కూడా అవగాహన కల్పించలేదు. రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం దేశంలోని బ్యాంకులన్నీ పంట రుణాలకు అదనంగా, అవసరమున్న రైతులకు ప్రైవేట్ అప్పులు తీర్చుకోవడానికి దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేసి వుంటే, ఈ మధ్య కాలంలో దేశవ్యాప్తంగా ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న లక్ష మందికి పైగా రైతులు ఇంకా భార్యాబిడ్డలతో సంతోషంగా జీవిస్తూ ఉండి వుండేవారు. రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రైవేట్ అప్పులు తీర్చుకోడానికి దీర్ఘ కాలిక రుణాలు మంజూరు చెయ్యాలని కోరుతూ వివిధ బ్యాంకులలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో వందలాది మంది రైతులతో దరఖాస్తు చేయించాము. ఏ ఒక్క బ్యాంకు కూడా మా మాటను పట్టించుకోలేదు. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్.ఎల్.బి.సి)కి, రిజర్వ్ బ్యాంక్ గవర్నరుకు, కేంద్ర ఆర్థిక, వ్యవసాయ శాఖా మంత్రులకు చివరికి ప్రధానమంత్రికి కూడా పదుల సంఖ్యలో నేను స్వయంగా లేఖలు రాశాను. స్పందన లేనందున 2018లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వాజ్యం (పిల్ 269/2018) దాఖలు చేశాను. గౌరవ హైకోర్టు ఈ అంశంపై విచారణ జరిపింది. రైతులకు అప్పులు ఇవ్వడానికి బ్యాంకులు నిరాకరించినప్పుడు, రైతులు ఫిర్యాదు చేసుకోడానికి వీలుగా ఒక వ్యవస్థ ఉండాలని స్పష్టం చేసింది. అందుకుగాను తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ%--% మెంబర్ సెక్రటరీని ప్రతివాదిగా చేర్చింది. ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం రైతులకు రుణాలు ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు ఇచ్చింది. రుణాలు అవసరమున్న రైతులు ఎవరికి వారు స్థానికంగా తమకు నిర్దేశించిన బ్యాంకులో దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. బ్యాంకుల నుంచి అనుకూలంగా స్పందన రాకపోతే ఆ రైతు తమ పరిధిలోని మండల, జిల్లా న్యాయ సేవాధికారి వద్ద ఫిర్యాదు చెయ్యాలని కూడా చెప్పింది. అట్టి ఒక్కొక్క రైతు ఫిర్యాదును ఒక ప్రత్యేక ఫిర్యాదుగా స్వీకరించి సంబంధిత బ్యాంకు అధికారులకు నోటీసు ఇవ్వాలని స్పష్టం చేసింది. ఆయా స్థానిక బ్యాంకుల అధికారులపై, పై అధికారులకు సమాచారం ఇవ్వడంతో పాటు, అవసరమైతే రెవిన్యూ అధికారులు, ఇతర అధికారుల సహాయం తీసుకొని ప్రైవేటు అప్పులు తీర్చుకోడానికి బ్యాంకు రుణం ఇచ్చేలా, ఆర్బీఐ ఇచ్చిన మార్గదర్శకాలు అమలు చేయించాలని ఆదేశమిచ్చింది. ఈ ప్రక్రియ మొత్తాన్ని తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికారి మెంబరు సెక్రటరీ పర్యవేక్షించాలని, ఈ ఉత్తర్వుల అమలులో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే సమస్య పరిష్కరించడానికి తదుపరి ఉత్తర్వులు ఇవ్వడానికి వీలుగా హైకోర్టును సంప్రదించాలని కూడా ఈ ఉత్తర్వులలో పేర్కొంది. ఐనప్పటికీ ఈ ఉత్తర్వులను అమలు చేయడానికి బ్యాంకులు సిద్ధం కాలేదు. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ప్రజా ప్రయోజన అవ్యాజ్యం పిటిషన్‌దారుగా నేను తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార మెంబెరు సెక్రటరీ గారికి ఫిర్యాదు చేశాను. నా ఫిర్యాదు ఆధారంగా, రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా రాష్ట్ర హైకోర్టు ఆవరణలో తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీతో సమావేశం ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్, నాబార్డ్ అధికారులతో పాటు, రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. రుణ మార్పిడి రుణాలపైన రైతులకు అవగాహన కల్పించాలని, రైతులను ఇబ్బంది పెట్టవద్దని, రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలు, రాష్ట్ర హైకోర్ట్ ఉత్తర్వులు అమలు చెయ్యాలని సమావేశానికి హాజరైన అధికారులకు స్పష్టంగా చెప్పారు. రైతులకు రుణ మార్పిడి రుణాలు ఇవ్వడానికి తమకు అభ్యంతరం లేదని, వీటి కోసం రాష్ట్రవ్యాప్తంగా రుణాలు అవసరమున్న రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని బ్యాంకు ఉన్నత స్థాయి అధికారులు ఈ సమావేశంలో ప్రకటించారు. అప్పటి నుంచి తెలంగాణ రైతు రక్షణ సమితి సభ్యులు ఉమ్మడి మెదక్ జిల్లాలో రుణ మార్పిడి రుణాలు అవసరమున్న రైతుల నుంచి బ్యాంకులలో రుణాల మంజూరుకు దరఖాస్తులు ఇప్పిస్తున్నారు. మా ప్రయత్నం మేరకు, తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా 21-04-2023 నాడు, ఇస్మాయిలీఖాన్‌పేట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఎనిమిది మంది రైతులకు నాలుగు లక్షల 90 వేల రూపాయలు రుణ మార్పిడి రుణాలను మంజూరు చేసింది. 28-04-2023న సంగారెడ్డి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏడుగురు రైతులకు 6.33 లక్షల రూపాయలను రుణ మార్పిడి రుణాలుగా మంజూరు చేసింది.రైతుల ప్రైవేటు అప్పులు తీర్చుకోడానికి 'రుణ మార్పిడి రుణాలు' మంజూరు చెయ్యాలని ఆర్బీఐ ఇచ్చిన మార్గదర్శకాలతో పాటు, మన రాష్ట్రంలో ఆర్బీఐ మార్గదర్శకాలను అమలు చెయ్యాలని రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు కూడా ఇచ్చినందు వలన, రైతులు దరఖాస్తు చేసుకుంటే 'రుణ మార్పిడి రుణాలు' మంజూరు చేస్తామని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సంఘం హైకోర్టుకు తెలిపినందున- అవసరం ఉన్న రైతులందరూ వారి సంబంధిత బ్యాంకులో దరఖాస్తు చేసుకోవాలి.

# ఈ పాలనలో ఓబీసీలకు ఒరిగిందేమిటి ?

ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో ప్రజల అభిప్రాయం తెలుసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టింది. ప్రతి నెల ఉద్యోగస్తులకు, పెన్షనర్లకు ఒకటో తారీఖు రావాల్సిన జీతం, పెన్షన్ రోజుల కొద్దీ నిరీక్షించాల్సిన పరిస్థితి. కేంద్రం చెప్పిన సంస్కరణలు అమలు చేస్తేనే రాష్ట్ర ప్రభుత్వాలకు రుణాలు అందుతుండడంతో విద్యుత్ సంస్కరణలు, మునిసిపల్ అర్బన్ డెవలప్మెంట్ సంస్కరణలు తప్పనిసరి అయ్యాయి. ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద రుణాల కోసం ఈ నిబంధనలు తప్పనిసరిగా మారాయి. ఇన్నాళ్లు రైతులకు ఉచిత విద్యుత్ అందగా కేంద్ర సంస్కరణలతో మోటార్లకు మీటర్లు బిగించనున్నారు. దీంతో వ్యవసాయ విద్యుత్‌కు ఇక నుంచి లెక్క పక్కా కానుంది. పెట్రోలు, డీజిల్, రవాణా రేట్లు, వ్యవసాయ పెట్టుబడి రెట్టింపు అయ్యాయి, దిగుబడి, గిట్టుబాటు ధరలు తగ్గాయి. రైతులకు రావాల్సిన ఇన్పుట్ సబ్సిడీ, ప్రాంప్ట్ రి పేమెంట్ ఇన్సెంటివ్, క్రాప్ లాస్ లేక రైతాంగం నిండా మునిగింది. గత మూడు సంవత్సరాలుగా సూక్ష్మ బిందు సేద్యానికి ఒక్క రూపాయి కేటాయించలేదు, రైతు భరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు ఇస్తామని బూటకాపు హామీ ఇచ్చిన ప్రభుత్వం మూడేళ్లయినా ఒక్క పనిముట్టు ఇవ్వలేదు. ఇక ఇంటిపన్ను, చెత్తపన్ను, చార్జీల మోత, కరెంటు చార్జీల పెంపుతో పేద మధ్యతరగతి ప్రజలు అల్లాడుతున్నారు. నవరత్నాల లో బిసి, ఎస్సీ ఎస్టీలకు ఒక్క రత్నం కూడా లేదు. సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీల కోసం ఒక్క ప్రత్యేక పథకం అమల్లో లేదు, ఈ మూడేళ్ల కాలంలో ఎస్సీ కార్పొరేషన్ నుంచి ఒక్కరికి కూడా ఒక్క రూపాయి రుణం మంజూరు చేయలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి దశాబ్దాల నుండి సబ్ ప్లాన్ చట్టం రాకముందు నుంచే దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం గత ప్రభుత్వాల అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాయి. మన రాష్ట్రంలో 2019 నుండి ఇరవై కి పైగా ఎస్సీ ల సంక్షేమ పథకాలు రద్దు చేశారు. ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పేద ప్రజల గడపకు వెళ్లే ముందు రద్దు చేసిన ఎస్సీ పథకాలు పునరుద్ధరించిన తదుపరి మాత్రమే దళిత వాడలలో గడప గడపకు కార్యక్రమం నిర్వహించాలని అలాగే రద్దు కాబడి పునరుద్ధరించవలసిన పథకాలు రద్దు చేసిన ఎస్సీ కార్పోరేషన్, మరియు ఎన్ఎస్ఎఫ్డిసి రుణాలు ను తక్షణమే పునరుద్ధరించాలి, సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు తో ఎస్సీ ల ఆర్థిక పురోభివృద్ధి / ఇన్కం జనరేషన్ స్కీమ్ లు పునరుద్ధరించాలి. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం పునరుద్ధరణ చేసి బిసి ఎస్సి ఎస్టీ మైనారిటీ పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పునరుద్ధరించాలి. బెస్ట్ ఎవైలబుల్ స్కూళు పునరుద్ధరించి, బహుజన పిల్లలకు సి కేటగిరి మెడికల్ సీట్ల కేటాయింపులో రిజర్వేషన్లు అమలు పరచి అంబేద్కర్ ఓవర్ సీస్ విద్యా పథకం పునరుద్ధరిం చాల. బుక్ బ్యాంక్ స్కీమ్ పునరుద్ధరణ. పేదల ఇళ్ల స్థలాల కోసం ఎస్సీ అసైన్డ్ భూములు సేకరణ ఆపాలి, కులాంతర వివాహాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. దళిత బంధు పథకం ఇచ్చి, రాష్ట్ర పారిశ్రామిక విధానం లో బీసీ, ఎస్టీ, ఎస్సీ ల కు స్థలాల కేటాయింపు, విద్యుత్, నీరు చార్జీలులో రాయితీ ఉండాలి. శిధిలమైన హాస్టళ్లకు నాడు నేడు ద్వారా బాగుచేసి మౌలిక, ఆధునిక సౌకర్యాల కల్పించాలి. మూత పడిన ఏపీ స్టడీ సర్కిల్ స్థలాన్ని కాపాడి, బిసి స్టడీ సర్కిల్ తెరిచి మెస్ చార్జీలు పెంచి, బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. ఉన్నత విద్య అభివృద్ధిలో భాగంగా విశ్వవిద్యాలయాలను యుద్ధప్రాతిపదికన నియామకాలు చేపట్టి విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలి. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మూడేళ్ల కాలంలో ఏడు సార్లు విద్యుత్ చార్జీలను పెంచారు. వచ్చే ఆగస్టు నుంచి విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల పేరుతో మరో భారం ప్రజలపై మోపేందుకు సిద్ధమయ్యారు. పదే పదే కరెంటు చార్జీల బాదుడు ప్రజల నెత్తిపై గుదిబండగా మారింది. గత మూడేళ్ల కాలంలో రాష్ట్రంలో ఒక్క నూతన పరిశ్రమ కూడా రాలేదు. ఉన్న పరిశ్రమలకు కూడా పవర్ హాలిడే ప్రకటించడం ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతోంది. ఏపీలో విద్యుత్ సంక్షోభానికి వైసీపీ ప్రభుత్వ విధానాలే కారణం. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే కుట్రకు తెర తీసినట్లున్నది. ఏపీ ప్రజలను ఇబ్బందులకు గురి చేసి, అదానీ కంపెనీకి వేలు చేకూర్చేలా జగన్మోహన్ రెడ్డి వ్యవహరించటం తగదు. ఇక మహిళల పై అత్యాచారాలు, వేధింపులు గత రెండు సంవత్సరాలలో ఇరవై శాతం పెరిగాయని వీరి గణాంకాలు తెలుపుతున్నాయి. మనుషుల్లో మార్పు రావాలి కానీ బలమైన చట్టాలు ఏమి చేయలేవు. ఏపీలో జగన్మోహన్ రెడ్డి చెబుతున్న అభివృద్ధి అంటే ప్రశ్నపత్రాల లీకేజీ, మహిళల పై అఘాయిత్యాలు, నిరుద్యోగం, పన్నుల మోత, కరెంటు చార్జీల మోతలు, విద్యుత్ కోతల వాతలేనా?. రాష్ట్ర అలాగే దేశ లౌకిక ప్రజాతంత్ర వ్యవస్థని దెబ్బతీసేట్టు వ్యవహరిస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య అనైక్యతను సృష్టిస్తూ, మతాల మధ్య ఆజ్యం పోస్తోంది. కేంద్ర ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రజలపై తన దాష్టికాన్ని చాటుతున్నది.

స్టాక్ మార్కెట్లు, బ్యాంకింగ్, ప్రభుత్వ రంగ సంస్థలు, రవాణా సంస్థలు అన్నీ దివాలా తీస్తున్నాయి. వేలాది సంవత్సరాలుగా అంటరాని వారిగా బానిస బతుకు బతికిన దళితులు ఈ మధ్యనే మహా మనిషి డా అంబేద్కర్ మూలాన పైకి వస్తున్నారు చదువుకుంటున్నారు , పిడికెడు అన్నం తింటున్నారు , కానీ ఆ పిడికెడు అన్నం కూడా తినొద్దని బానిస బతుకులే ఇంకా బతకాలని ఆరెస్సెస్ దాని అనుబంధ సంస్థల క్రూరమైన ఆలోచన. బీజేపీని రాజకీయశక్తి గా నిలపడం దానికి ఏ పనికైనా తెగించడం మతాల పేరిట జనాలను రెచ్చగొట్టడం , అల్లర్లు సృష్టించడం ఆరెస్సెస్ వర్కర్స్ పని , ఒకసారి గెలిచినా తర్వాత లోక్ సభ , రాజ్య సభ లో మెజారిటీ వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని మార్చడం అసలైన పని . విశ్వ హిందూ పరిషత్ మత మార్పిడులు జరగకుండా చూడడం మరి ముఖ్యంగా దళితులు క్రైస్తవ మతంలోకి ఇస్లాంలోకి వెళ్లకుండా చూడడం తద్వారా హిందూ మతం లో ఉంచి అంటరాని వారిగా కొనసాగించి వాళ్ళ బతుకుల్ని విరగొట్టడం ఏక్తా భారత్ పేరుతో చర్చీల మీద మసీదుల మీద దాడులు జరిపించడం మతం మారిన వారిని తిరిగి హిందూ మతం లోకి రప్పించడం. బజ్ రంగ్ దళ్ -హిందూ పండుగలు జరిపించడం ఆపై బిసి యువకులను తమ వైపు తిప్పుకోవడము రామ నవమి , హనుమాన్ జయంతి , గణపతి ఉత్సవాల పేరిట అల్లర్లు చేయడం , ప్రేమ జంటలను భయపెట్టడం తద్వారా ఇంటర్ క్యాస్ట్ మ్యారేజెస్ జరగకుండా చూడడం . చరిత్రకు వక్రభాష్యం తెలుపుతూ పుక్కిట పురాణాలు , అశాస్త్రీయ భావజాలాన్ని, హరికథలను సంస్కృతి వారసత్వ సంపద పేరుతో పిల్లలకు విష బీజాలు వేయడం జరుగుతుంది. విద్యార్థి దశ నుంచే తమ భావజాలాని వారిపై రుద్దడం , కాలేజీలలో యూనివర్సిటీలలో తమ వ్యక్తులను తయారు చేసుకోవడం విశ్వవిద్యాలయా లలో విద్యార్థుల ఐక్యతను దెబ్బతీసి, నిత్యం రావణ కాష్టం రగిలించడం జరుగుతున్నది. అఖిల భారత అధివక్త పరిషత్ ఏర్పాటు చేసి ఆధిపత్య వర్ణ వాళ్ళు దళితుల మీద చేసే అరాచకాల మీద ఏమైనా కేసులు పడితే వాటిని కొట్టేయించేలా చెయ్యడం , హైందవ మతం మీద ఎవరన్నా ఏమన్నా అన్న , దూషించిన వారిపై కేసులు పెట్టడం . అసమానతలకు పెద్దపీట వేసే మనుధర్మాన్ని బోధించడం వీరు చేస్తున్న పెద్ద ఘనకార్యం. బాబా అంబెద్కర్ పై కపట ప్రేమ, ఓట్ల కోసం అంబేద్కర్ గారి విగ్రహానికి వంగి వంగి నమస్కరిస్తారు కానీ లోపల కోపంతో రగిలి పోతూ ఉంటారు. ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుంటే, రిజర్వేషన్లు తీసివేసి ప్రైవేటీకరణకు పెద్దపీట వేసి బహుజనుల జీవితాల్ని ఛిద్రం చేస్తుంటే అదే పార్టీతో అంటకాగి తిరగడానికి తెలుగుదేశం, జనసేన ఉబలాటపడుతున్నారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వ బాదుడు పై నిరసనలు చేయడం తప్ప కేంద్ర బాదుడు పై నోరు విప్పని బాబుని మళ్ళీ గద్దెనెక్కించాలా ? ప్రజలు ఒక్కటి మాత్రం గుర్తుంచుకోవాలి ఏ పార్టీకి వోట్ వేసిన ప్రజలకు వరిగేది ఏమి లేదు కానీ మతతత్వ పార్టీలకు వోట్ వేస్తే మాత్రం ప్రజలు తమ చేయి తామే నరుకున్నటు. మీ జీవితలు మీ చేతుల్లో ఉన్నాయని గుర్తుంచుకోండి. రాబోయే రోజుల్లో మనువాద పార్టీలకు బుద్ధి చెబుదాం మన ఓటు శక్తి ఏమిటో నిరూపిద్దాం భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం.

**డా యం. సురేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్సు వేదిక.**

# కడపటి ఘట్టంలో కర్ణాటక రాగం




కర్ణాటక శాసనసభ ఎన్నికల తేదీ దగ్గరైన కొద్దీ బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తుందనే ఆశలు ఆవిరైపోతున్నాయి. అత్యధిక సర్వేలు, అభిప్రాయ సేకరణలు కాంగ్రెస్‌కే అనుకూలతను చూపిస్తున్నాయి. మూడు సర్వేలు కాంగ్రెస్ విజయం సాధిస్తుందని జోస్యం చెబుతుంటే ఒక్క అభిప్రాయ సేకరణ బిజెపి పెద్ద పార్టీగా వస్తుందని మాత్రమే చెబుతున్నది. క్షేత్ర స్థాయిలో పరిశీలించినవారు కూడా దాదాపు ఇదే అంచనాకు వస్తున్నారు. ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా ప్రచార సరళి కూడా అలాంటి సంకేతాలే ఇస్తున్నది. విజయావకాశాలు సన్నగిల్లడం వల్లనే మోడీ నేరుగా మతపరమైన అంశాలలో భాషలో మాట్లాడేందుకు సిద్ధమైపోయారు. అఖరుకు కేరళ స్టోరీ వంటి సినిమాను కూడా మతతత్వ ప్రచారానికి ఉపయోగించుకోవడం మొదలెట్టారు. ఎన్నికలలో కాంగ్రెస్ ప్రచార సరళి, బిజెపిపై దాని విమర్శలు ఒకటైతే మూడో శక్తిగా కొనసాగుతున్న జెడి ఎస్ తన బలం పెరిగిందంటూ మరోవైపున చెప్పుకుంటున్నది (ఎన్నికలకు సంబంధించిన రాజకీయాంశాలు గతంలో ప్రజాశక్తి ప్రచురించింది.). తక్షణ రాజకీయాంశాలతో పాటు కర్ణాటక సామాజిక నేపథ్యాలు, పార్టీల వ్యూహాలు, సర్వేల అంచనాలు ఇప్పుడు చూద్దాం.

**సర్వేల అంచనాలు**

మొట్టమొదటగా ఎబిపి సి ఓటరు సర్వే రాష్ట్రంలోని 224 స్థానాల్లోనూ కాంగ్రెస్ 107 నుంచి 119 వరకూ తెచ్చుకోవచ్చని వెల్లడించింది. బిజెపికి 74 నుంచి 86 వస్తాయని జెడిఎస్‌కు 23 నుంచి 35 రావచ్చని ఈ సర్వే పేర్కొంటున్నది. ఓట్ల విషయానికొస్తే కాంగ్రెస్‌కు 40 శాతం బిజెపికి 35 శాతం జెడిఎస్‌కు 17 శాతం, ఇతరులకు 8 శాతం రావచ్చని సూచితమైంది. టి.వి 9 కన్నడ సి ఓటరు సర్వే కూడా దాదాపు ఇలాగే వుంది. ఇదే సి ఓటరు ఇండియా టుడేతో చేసిన సర్వేలోనూ బిజెపి ఓటమి పాలవుతున్నది. ముఖ్యమంత్రిగా ఎవరికి ఎక్కువ అవకాశముందన్న దానిపై కాంగ్రెస్ నేత సిద్దరామయ్య 42 శాతం ఓట్లతో ముందున్నారు. ప్రస్తుత బిజెపి సి.ఎం బసవరాజ్ బొమ్మై 31 శాతంతో వెనకబడిపోయారు. మరో కన్నడ వార్తా వేదిక జరిపిన సర్వే లోనూ 132-140 సీట్లతో కాంగ్రెస్ మంచి ఆధిక్యత చూపిస్తున్నది. బిజెపికి 57 నుంచి 65 వరకూ మాత్రమే వస్తాయంటున్నది. జీ న్యూస్ మ్యాట్రిజ్ ఒపీనియన్ పోల్ మాత్రం 103-115 సీట్లతో బిజెపి ఏకైక పెద్ద పార్టీగా వస్తున్నట్టు కనిపిస్తుంది. కాంగ్రెస్‌కు 79-91, జెడిఎస్‌కు 26-36 ఇతరులకు మూడు వరకు రావచ్చని అంచనా కట్టింది. లక్ష 80 వేల మందితో చేసిన ఈ సర్వే చాలా పెద్దదంటూ మోడీ ప్రభావం వల్లనే ఎన్నికల దృశ్యం మారిపోతుందని జీ అంటున్నది. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కాంగ్రెస్‌కు పెద్దగా మేలు చేసిందేమీ లేదని కూడా వ్యాఖ్యానించింది. కన్నడ ఛానల్ సువర్ణ మూడోసారి జరిపిన సర్వే లోనూ జన్ కీ బాత్ సర్వే లోనూ బిజెపి ఏకైక పెద్ద పార్టీగా వస్తుందని చెబుతున్నాయి.దేశంలో హ్యాట్రిక్ విజయం ఖాయమని ఎంత చెప్పుకుంటున్నా బిజెపి నాయకత్వానికి తన పరిమితులు స్పష్టంగా తెలుసు. అందులోనూ దక్షిణ భారత దేశంలో వారికి మొదటి నుంచి ఠికానా లేదు. కర్ణాటక లోని చిత్ర విచిత్రమైన మత సామాజిక వైరుధ్యాలను రాజకీయ కోణంలోకి మళ్లించడం వల్లనే మాజీ ముఖ్యమంత్రి యెడియూరప్ప వంటి వారు అక్కడ కాలూనగలిగారు. కాని గత రెండు దశాబ్దాలలోనూ బిజెపి ఎన్నికల విజయాలు కొన్ని సాధించినప్పటికీ మూల సిద్ధాంతమైన హిందూత్వ వ్యూహం మాత్రం ఆ స్థాయిలోనూ అంత వేగంగానూ వేళ్లూనుకోలేకపోయింది. అనేకసార్లు అధికారంలోకి వచ్చినా ఏ ముఖ్యమంత్రి కుదురుగా వున్నది లేదు. బిజెపి సిఎంల సగటు పాలనా కాలం 800 రోజులు మాత్రమే! ఒక్క యెడియూరప్ప నానా తంటాలు పడి ఫిరాయింపుదార్ల సహాయంతో నాలుగు సార్లు పీఠమెక్కి 3182 రోజులు పూర్తి చేసుకున్నాడు. అంటే బిజెపి పాలన అస్థిరత్వ మయంగానూ అవినీతి భరితంగానూ కొనసాగిందన్నమాట. దీనికి మతతత్వం జోడించి హిజాబ్, లవ్ జిహాద్, టిప్పు సుల్తాన్, ముస్లిం రిజర్వేషన్ వంటివి ఎన్ని తెచ్చినా ఇవేవీ బిజెపి కి స్థిరమైన పునాది కల్పించలేకపోయాయి.

**భిన్న సామాజిక శిబిరాలు**

పితృభూమి, పుణ్యభూమి వంటి వీరసావర్కార్ హిందూత్వ పదజాలం కర్ణాటక లోని కొన్ని ప్రాంతాలలోనైనా ప్రభావం చూపించి వుండకపోతే బిజెపి అక్కడ బలం పుంజుకోగలిగేది కాదు. భాషా జాతీయ భావన అందుకు తోడ్పడింది. సామాజిక సమీకరణలూ, రాజకీయ మితవాదం అక్కడ ప్రాబల్యం వహించాయి. వామపక్ష శక్తులు పరిమిత ప్రభావాన్నే చూపుతూ వచ్చాయి. మైసూర్ కర్ణాటక, హైదరాబాద్ కర్ణాటక (ఇప్పుడు కళ్యాణ కర్ణాటక), బాంబే కర్ణాటక (ఇప్పుడు కిట్టూరు కర్ణాటక) అని మూడు భాగాలుగా చెప్పుకునే రాష్ట్రం భాషా ప్రయుక్త ప్రాతిపదికన 1956లో ఏర్పడిన తర్వాత కూడా ఈ ప్రాంతీయ ప్రత్యేకతలు, సాంస్కృతిక ముద్రలు కర్ణాటక రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. కిట్టూరు కర్ణాటకలో సంఘ పరివార్ శక్తులు కొంత పట్టు సంపాదించగలిగాయి. కాని ఒక బలమైన శక్తిగా వున్న లింగాయత్‌లు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని బ్రాహ్మణేతర ఉద్యమ తరహాను అనుసరించారు. విశేషమేమంటే వీరికి మఠాలు కేంద్రాలుగా ఉపకరించాయి. తమది ప్రత్యేక సమూహమని లింగాయత్‌లు 1940ల నాటికే ప్రకటించారు. కర్ణాటక రాష్ట్ర ఏర్పాటుకు తామే పునాది వేశామని కూడా వారి నేతల వాదన. కాంగ్రెస్ గుత్తాధిపత్యం సాగిన 70వ దశకం వరకూ వీరు చాలావరకూ ఉపేక్షా భావనకు గురైనారు. 1983లో ఎ.పి లో ఎన్టీఆర్ రంగ ప్రవేశం చేసినప్పుడే కర్ణాటక లోనూ మొదటిసారి రామకృష్ణ హెగ్డే నాయకత్వంలో జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది. జాతీయంగా జనతా ప్రయోగం ముక్కలైన తర్వాత కర్ణాటకలో దక్కిన ఈ విజయం కొత్త దశను సూచిస్తుంది. అయితే ఆ దశలోనూ లింగాయత్‌లకు తగిన ప్రాధాన్యత దక్కలేదని అసంతృప్తి పెరిగింది. 1991లో తొలి లింగాయత్ ముఖ్యమంత్రి వీరేంద్ర పాటిల్‌ను ముఖ్యమంత్రి పీఠం నుంచి తొలగించిన నాటి నుంచి కాంగ్రెస్ లింగాయత్‌లలో మరింత వెనకపట్టు పట్టింది. గాలి జనార్ధనరెడ్డి వంటి అక్రమ కుబేరుల అండదండలతో యెడియూరప్ప వారిని బిజెపి వైపు తిప్పుకోగలిగారు. ఈ మధ్యనే కాంగ్రెస్‌లో చేరిన మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ షట్టర్ వంటివారు అలా వచ్చిన వారే. ఇంకో వైపున జనతా శిబిరంలో లుకలుకల మధ్య లింగాయత్ వ్యతిరేక శక్తులను దేవెగౌడ సమీకరించుకోగలిగారు. ప్రధాని పదవి కూడా కొంతకాలం నిర్వహించి వచ్చిన తర్వాత ఆయన పూర్తిగా మరో వ్యవసాయ కులమైన వొక్కలింగలపై దృష్టి పెట్టారు. ఆ విధంగా దక్షిణ కర్ణాటకలో కొంత పట్టు సాధించగలిగారు.

## మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం మేజర్ జనరల్ రాకేష్ మనోచాని కలిసిన తాండ సాంబశివరావు



బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 9 :బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావుఉమ్మడి గుంటూరు జిల్లా లోని మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం అభ్యర్ధన మేరకు సికంద్రబాద్ నుండి గుంటూరు వచ్చిన తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండర్ మేజర్ జనరల్ రాకేష్ మనోచా నీ కలిసి నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లా లోని మాజీ సైనికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వివరించి త్వరగా పరిష్కరించాలని కోరుతున్న బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. వెంటనే స్పందించిన జనరల్ రాకేష్ మనొచా బాపట్ల జిల్లా లోని మాజీ సైనికుల సమస్యలు తీర్చుటకు త్వరలోనే బాపట్ల సూర్యలంక క్యాంటీన్ ను అదేవిధంగా పరిసర ప్రాంతాల్లో పర్యటిస్తాము అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా సైనిక సంక్షేమ అధికారిని గుణ షీలా, సూపరింటెండెంట్ ఆనందరావు, మేనేజర్ శంకరయ్య, సైనిక అధికారులు, బాపట్ల మాజీ సైనికులు సుంకర శేషగిరి రావు, అల్లావుద్దీన్, షేక్ కరీముల్లా, కృష్ణా రావు, డి వెంకటేశ్వర్లు, రుకమాదరావు మరియు భారీ సంఖ్యలో మాజీ సైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారత్ బచావో సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలి..




ఏలూరు, ప్రజాపాలన ప్రతినిధి : ప్రస్తుతం భారత దేశం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికత్వం పెను ప్రమాధంలో ఉన్నవి. దేశంలో ఎటు చూసినా రాజ్యాంగ ఉల్లంఘనలు. హక్కుల ఉల్లంఘనలు హద్దుమీరి పోతున్నాయని. భారత్ బచావో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మంగళవారం పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు, కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణిలో ఉంటూ జాతీయ ప్రజాస్వామ్య వ్యవస్తలను ప్రైవేటు వ్యక్తుల చేతులలో పెడుతూ ప్రజాస్వామ్యానికి పెనుముప్పు తీసుకువస్తుందన్నరు. నీరు, నిప్పు ,గాలి ,భూమి, కాశం , పంచ భూతాలను దేనిని వదలకుండా అన్ని ప్రకృతి సంపదలను వదలకుండా ప్రైవేటైజేషన్ చేస్తుందన్నరు, ప్రశ్నించిన విలేకరులను వారికి సహకరించిన వారి పై దేశద్రోహం కేసులు పెట్టి పెద్ద పెద్ద జైళ్ల కు పంపుతుందన్నారు, ఉదాహరణకు సంజీవ్ బట్టి ఐపీఎస్, ప్రొ.జి.ఎస్. సాయిబాబా, తీస్తా సేతల్వాద్ ప్రముఖ విలేకరిని జైళ్లకు పంపారన్నారు. గౌరీ లంకేష్ లాంటి ప్రజాస్వామ్య విలేకరులను చంపివేసారు కూడా. రాజకీయ నాయకులను, నిజాయితీ కలిగిన ఉద్యోగులను ఏసీబి, ఈడీలను పంపి, న్యాయస్తానాలలో తప్పుడు కేసులు పెట్టి బయభ్రాంతులకు గురిచేసి ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుంది. టీవీ డిబెట్లలో రాజ్యాంగాన్ని మార్చేస్తామని ఆరెసెన్స్ , బిజెపి నాయకులు బహిరంగంగా ప్రకటిస్తున్నారన్నరు. బ్యాంకులు లూటీ చేసి దేశం విడిచి పారిపోయిన దేశద్రోహులను పట్టుకు రాకుండా లక్షల కోట్లు మాఫీ చేస్తూ ఆ భారాన్ని సామాన్య ప్రజలపైన వేస్తూ ప్రజలను దారిద్యములోనికి నెట్టి వేస్తున్నారన్నారు. క్రోని క్యాపిటలిజం పేరుతో ప్రభుత్వ ధనాన్ని అంబానీ, ఆధాని లాంటి బడ కార్పొరేట్ వ్యక్తులకు దోచి పెడుతూ ప్రభుత్వ ఖజానా కాళీ చేస్తున్నారన్నారు. ఈ ఫాసిజం, మనువాదుల నుండి దేశాన్ని కాపాడడానికి భారత్ బచావో ముందుకు వచ్చింది. కావున ఏలూరు జిల్లా కేంద్రంలో సిఐటియూ భవనంలో ఏర్పాటు చేసిన సభకు నేటి తరం యువతీ యువకులు ముందుకు రావాలని భారత రాజ్యాంగాన్ని ప్రజా పరిరక్షణ కాపాడాలని ప్రతి ఒక్కరూ హాజరుకావలసిందిగా పిలుపునిచ్చారు. ప్రింట్ అండ్ డిజిటల్ మీడియా ద్వారా ఆహ్వానం పలుకుతున్నామన్నరు. భారత దేశాన్ని కాపాడుకోవడానికి మీ వంతు సహకారాన్ని అందించ లని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాట్రు బసవరాజు, నూకపెయ్యి కార్తీక్, మత్తే బాబి గుబ్రల నాగేశ్వరరావు, పాము రవీంద్రనాథ్, కర్రే అంబేద్కర్, జి మధు, కాపుదాసి రవికుమార్, బత్తుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాది బాలాత్రిపుర సుందరమ్మ ఆత్మ శాంతి చేకూరాలని గరుడ పురాణం కార్యక్రమం చేయించిన మల్లాది విష్ణు బ్రదర్స్

ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాతృమూర్తి మల్లాది బాలాత్రిపుర సుందరమ్మ 01/05/2023 తేదీన స్వర్గస్తులయ్యారు వారి చిత్రపటానికి పూలమాలలు వారి ఆత్మ శాంతి చేకూరాలని మల్లాది విష్ణు బ్రదర్స్ వారి స్వగృహం వద్ద ఐదో రోజు చల్లా హనుమంతరావు పూజారి సహస్తాలతో గరుడ పురాణం శ్రావణం కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమం ఉద్దేశం మరణించిన వారికి ఆత్మ శాంతి చేకూర్చే విధంగా కార్యక్రమం చేపట్టడం జరిగింది కార్యక్రమంలో సెంట్రల్ నియోజవర్గం ఎమ్మెల్యే మల్లాది విష్ణు మరియు వారి సోదరులు మల్లాది రాజేంద్ర. మల్లాది శ్రీనువాస్. పాల్గొన్నారు. విజయవాడ నగరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పలువురు పెద్దలు నగరంలో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు వచ్చి ఎమ్మెల్యే విష్ణు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యన్ని తెలిపారు.

## ప్రభుత్వం రైతులను తక్షణమే ఆదుకోవాలి: తెదేపా నేతల ధర్నా



నరసాపురం, మే 9 (ప్రజాపాలన ప్రతినిధి) :ఇటీవల కోసం అకాల వర్షాల కారణంగా పంట నీట మునిగి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని, తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం నరసాపురం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీతో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని వారు నినాదాలు చేశారు. అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని కౌలు రైతులను ఆదుకోవాలని వరి రైతులకు ఎకరాకు 25 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలనని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ఆలస్యం చేయడం వల్ల రైతులు ధాన్యం అమ్ముకోవడానికి కనీసం సంచులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని బస్తాకు వంద నుంచి150 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని లేదా రెండు కేజీలు ధాన్యాన్ని సేకరిస్తున్నారని ఇలాంటి చర్యలు మానుకోవాలని హెతవు పలికారు. మంత్రి కారుమూరి నాగేశ్వరరావు రైతులు తడిసిన ధాన్యానికి నష్టపరిహారం ఇవ్వాలని కోరిన వ్యక్తిని ఎర్రిపప్పా అని సంబోధించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని తెలుగుదేశం పార్టీ రైతులకు అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం ఉత్తరప్రగాల్బాలు మాని... రైతన్నలను అందుకోవాలి : టిడిపి నాయకులు



గోకవరం ప్రజా పాలన మే 9: వైసీపీ ప్రభుత్వం ఉత్తరప్రగాల్బాలు మాని అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతన్నలను అందుకోవాలని తెలుగు దేశం పార్టీ నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద. మంగళవారం టిడిపి నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు తగిన గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలన్నారు. అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట చేజారిపోయిందని తక్షణం ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు. తాసిల్దార్ శ్రీనివాస్ కు తెలుగు తమ్ముళ్లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో.మండల టీడీపీ కన్వీనర్ మంగ రౌతు రామకృష్ణ , తెలుగుదేశం రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు అడపా భరత్. రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి ఉ ంగరాల రాము.మండల రైతు అధ్యక్షుడు చింతల రామకృష్ణ.మాజీ జడ్పిటిసి పాలూరి బోసుబాబు, టిడిపి సీనియర్ నాయకులు వలేపల్లి సత్యనారాయణ.హలోనెన్ కన్నబాబు.నారా ప్రసాద్. బాదంపూడి ప్రకాష్. సత్యం పెద్ద అబ్బులు బత్తుల సత్తిబాబు.గుండా శివ, ఉంగరాల గణేష్.పోసిన ప్రసాద్, మండిగ గంగాధర్ పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్న రైటర్ షేక్ కరిముల్లా



ప్రజా పాలన బాపట్ల రూరల్ మే 9:భారతదేశంలో చూడడానికి ఎలా ఉన్నా బతకడానికి చాలా బాగుంటుందని చాలామంది అంటూ ఉ ంటారు. భారతదేశం చాలా గొప్పది. అన్ని మతాలవారు జాతుల వారిని సమానంగా చూస్తుందని చాలా పేరు ఉంది. ఇది ప్రజాస్వామ్య దేశం ఇక్కడ జీవించడానికి ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ఉంటుంది. ఇతర దేశాల కంటే భారతదేశంలో సమానత్వం ఎక్కువగా ఉంటుంది. ఒకరి విషయంలో మరొకరు తల దూర్చారు. ప్రజలంతా కలిసి మెలిసి ఉ ంటారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అనడానికి ఒక గొప్ప నిదర్శనం. హిందూ ముస్లిం అనగానే ఠక్కున నెగెటివ్ ఆలోచనలు వచ్చేస్తాయి. ఇప్పుడు జరిగిన ఘటన అందుకు భిన్నంగా దేశంలోని హిందూ ముస్లింల సోదర భావాన్ని చాటిచెప్పింది. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్లో రైటర్ గా పని చేస్తున్నటువంటి షేక్ కరిముల్లా ప్రతిరోజు తను వృత్తిరీత్యా పోలీస్ స్టేషన్ లోపలికి వస్తు ముందుగా ద్వారం దగ్గర ఉన్నటువంటి వినాయకుడికి పూజ చేసిన తర్వాతే అతను విధుల్లోకి చేరతాడు. మతం ఏదైనా దేవుడు ఒకటేనంటూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాడు. మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధిపొందాలని పొందాలని కొందరు రాజకీయ నాయకులు ప్రయత్నిస్తుంటే కొందరు ప్రజలు మాత్రం వాటికి భిన్నంగా ప్రవర్ధిస్తున్నారు. రాముడు అయినా, అల్లా అయినా, ఏసుప్రభువు అయినా ఒక్కటే అని రైటర్ కరిముల్లా నిరూపిస్తున్నాడు. రైటర్ షేక్ కరిముల్లా ను ప్రజలందరూ చాలా గొప్పగా మెచ్చుకుంటున్నారు.

## ఏబీయమ్ స్కూల్ గ్రౌండ్ లో నిర్మిస్తున్న క్రాఫ్ట్ బజారు వెంటనే తొలగించాలి




బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 9: బావట్ల జిల్లా బావట్ల టౌన్ లో గల ఏబీయమ్ స్కూల్ గ్రౌండ్ లో నిర్మిస్తున్న క్రాఫ్ట్ బజారు తొలగించాలని ఏబీఎయమ్ స్కూల్ కరస్పాండెంట్ ఇనగలూరి మాల్యాద్రి మీడియా పూర్వకంగా 3- 5 -2023 తెలియజేయగా 4-5. తేదీన విద్యాశాఖ అధికారి డిప్యూటీ డివో స్కూల్ ఆవరణంలో లోకి వచ్చి పరిశీలించి ఎలాంటి వ్యాపారం కార్యకలాపాలను నిర్వహించడానికి వీలులేదని తెలియపరచినప్పటికీ అధికారి మాటలు లెక్కచేయకుండా మరల ప్రారంభించడానికి తగు ఏర్పాట్లు చేయుచున్న తరుణంలో ఈరోజు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా బాపట్ల పట్టణ సీఐ కృష్ణయ్య ను కోరడమైనది.

## పలు చోట్ల కరెంట్ కష్టాలు



ద్రాక్షారామం, ప్రజాపాలన ప్రతినిధి: నియోజకవర్గంలో పలు చోట్ల కరెంట్ కష్టాలు మొదలయ్యాయని అర్ధరాత్రి, అపరాత్రి లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు కరెంట్ తీస్తున్నారని నియోజకవర్గం మైనార్టీ బీసీ సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తంచేశారు. ద్రాక్షారామ లో రాత్రి 10,12 గంటలకు తెల్లవారు జామున 3,4 గంటలకు కరెంట్ తీసివేశారు. అసలే ఎండలు, ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగి పోయాయి. దానికి తోడు కరెంట్ పలు మార్లు తీసివేయడంవలన ఇళ్లల్లో వేడి, ఉక్కపోత మరియు దోమలు బెడద ఎక్కువగా ఉండటం వలన ప్రజలు,చిన్న పిల్లలు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవతున్నారు.కావున ఇప్పటికైనా సంభందిత అధికారులు స్పందించి రాత్రుళ్ళు కరెంట్ పోకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలి తెలిపారు

## ప్రభుత్వం ఉచిత సీట్ల భర్తీ పక్కాగా అమలు చేయాలి



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: కొన్ని కార్పొరేట్. ప్రైవేట్ స్కూళ్ల కరస్పాండెంట్లు ఉచిత సీట్ల భర్తీని వ్యాపారంగా మార్చుకోవడం సబబు కాదు. దీనిపై ప్రభుత్వ అధికారులు స్పందించాలి. డబ్బులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉ చితంగా చదువుకొనే వెసులుబాటు కల్పించాలి, విద్యా వ్యాపారం అరికట్టాలి విద్యాశాఖ అధికారులు నిద్ర మత్తు విడవాలి విద్య హక్కు చట్టం 2009. సెక్షన్ 12 1 కింద కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో పేద మధ్య తరగతి వెనకబడిన వర్గాలకు 25% ఉచిత విద్య సీట్లు కేటాయించాలిఅనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు: మల్లెల ప్రసాద్ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం,

# జగన్ రెడ్డి పాలనలో వ్యవస్థలన్ని అవస్థల పాలు

పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 9 (ప్రజా పాలన ప్రతినిధి,): నరసరావుపేట పట్టణంలో వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ మన వ్యాపారస్తులకు" కార్యక్రమాన్ని శివుని బొమ్మ సెంటర్ నుండి శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి,పొట్టి శ్రీరాములు, కొణిజేటి రోశయ్య విగ్రహాలకు నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు వ్యాపారస్తులు పాల్గొని వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.నరసరావుపేట వీధులన్నీ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల నినాదాలతో హోరెత్తాయి.జగన్ రెడ్డి ప్రభుత్వ ధ్బర్యాలను కరపత్రాలు ప్రచురించి వ్యాపారస్తులకు పంపిణీ చేశారు.వ్యాపారస్తులు, ఆర్యవైశ్యుల తరలివచ్చిన ప్రజలను చూసి నరసరావుపేటకు కాబోయే ఎమ్మెల్యే అరవింద బాబేనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డా.చదలవాడ మాట్లాడుతూ........జగన్ రెడ్డి పాలనలో వ్యవస్థలన్నీ అవస్థలు పడుతున్నాయని పెరిగిన నిత్యవసర వస్తు ధరలతో ప్రజల నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయలేకపోవడం వల్ల వ్యాపారస్తుల వ్యాపారాలు దెబ్బతిన్నాయన్నారు.వ్యాపారాలు చేసుకునే ఆర్యవైశ్యులను వైసీపీ నేతల అవినీతి,అక్రమాలను ప్రశ్నించారని ఒంగోలులో సుబ్బారావు గుప్త దగ్గర మొదలుకొని తాడేపల్లి వరకు అనేక మంది ఆర్యవైశ్యుల పై అక్రమ,గంజాయి కేసులు పెట్టి వైసీపీ నేతలు ఆర్యవైశ్యులను అవమానించారని మండిపడ్డారు. నిత్యవసర వస్తువులు దగ్గర మొదలుకొని సకల వస్తువులను పేద ప్రజలకు విక్రయిస్తూ వస్తువు సేవలందించే ఆర్యవైశ్యుల వ్యాపారాలు జగన్ రెడ్డి పన్నుపోటుతో ఆర్యవైశ్యుల వెన్నెముకలు విరిగిపోయాయని డా.చదలవాడ ఆవేదన వ్యక్తం చేశారు.జే టాక్స్ వసూళ్లకు ఎమ్మెల్యేలకు,మంత్రులకు జగన్ రెడ్డి టార్గెట్ పెట్టారని టార్గెట్లను రీచ్ అవ్వడానికి ఎమ్మెల్యేలు,మంత్రులు వ్యాపారస్తుల దగ్గర జే టాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు.జే టాక్స్ లు కట్టలేక అనేక మంది వ్యాపారస్తులు వ్యాపారాలు మూసివేశారన్నారు. అన్ని వర్గాల క్షేమం,సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్ని వర్గాల ప్రజలు సైకో పోవాలి సైకిల్ రావాలని కోరుకుంటున్నా రన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాష్ట్ర నాయకులు వల్లెపు నాగేశ్వరరావు,వేల్పుల సింహాద్రి యాదవ్,రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు,తెలుగు వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి అత్తులూరి సుబ్బారావు,వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి వనమా శివ,అరవపల్లి ఆంజనేయులు, మన్నన్ షరీఫ్,పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు వేల్లంపల్లి రవిశంకర్,రాష్ట్ర వాణిజ్య విభాగ ఉ పాధ్యక్షుడు చేవూరు కృష్ణమూర్తి,పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షుడు పల్లబోతు ప్రసాద్,గురజాల వాణిజ్య విభాగం అధ్యక్షుడు చేగు రమేష్,సీనియర్ నాయకులు మాజేటీ వెంకటేష్, సికాకొల్లి సూర్యనారాయణ,మాజీ కౌన్సిలర్లు గట్టుపల్లి సత్య నారాయణ, కొత్తూరి హనుమంతరావు,కదం నాగజ్యోతి,కడియం కోటి సుబ్బారావు,కొత్తూరి సుబ్బారాయుడు,బొడ్డపాటి పేరయ్య,వెట్టు వెంకటేశ్వర రెడ్డి,కొత్తమాసు వెంకయ్య,గుర్రం సుబ్రహ్మణ్యం,కొత్తమాసు మెహర్, మానుకొండ జాహ్నవి,కనుమూరి లక్ష్మి,సింధు చౌదరి,నియోజకవర్గ వాణిజ్య విభాగం సభ్యులు మాజేటి పుల్లారావు,దెసూ శ్రీను,రాయవరపు సురేష్,కోడూరు శేషగిరి,పోనుగోటి శ్రీనివాస్ రావు,గడిపర్తి సురేష్, నాగూర్,టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్‌రేట్‌లో ..

# “జగనన్నకు చెబుదాం” అనే కార్యక్రమం

అమలాపురం మే09 ప్రజాపాలన ప్రతినిధి :అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రెట్ లో మంగళవారం ''జగనన్నకు చెబుదాం'' అనే కార్యక్రమంలో కలెక్టర్ ఎమ్మెల్యే, ఎంపీలు మరియు పోలీస్ అధికారులు ఇతర సిబ్బంది వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో ఎదురయ్యే సమస్యలను మరింత నాణ్యతతో పరిష్కారం చూపాలన్న తపనతో"జగనన్నకు చెబుదాం" కార్యక్రమం రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి జగనన్నకు చెబుదాం. జే కే సి కార్యక్రమాన్ని వెబ్సైట్ ద్వారా



లాంచనంగా ప్రారంభించారు .ఈ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ స్థానిక కలెక్టరేట్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరుల ఫిర్యాదు లన్నింటినీ కేంద్రీకృత పద్ధతిలో సేకరించి, వాటిని మిషన్ మోడ్‌లో పరిష్కరించడానికి ప్రభుత్వం ఇకపై చురుకైన చొరవ చూపనున్నదని తెలిపారు. సంక్షేమ పథకాలు అందుకోవడంలో రేషన్ కార్డు వంటివి పొందడంలో ప్రభుత్వ సేవలకు సంబంధించి రెవెన్యూ రికార్డులకు సంబంధించి సమస్యల పరిష్కారానికి 1902 టోల్-ఫ్రీ నంబర్‌ని ఉపయోగించి, కాల్ చేసి ప్రతినిధితో సమస్యను చెప్పాలని ఫిర్యాదును నమోదు చేసుకొని యువర్ సర్వీస్ రిక్వెస్ట్ వైయస్సార్ యూనిక్ ఐడిని కేటాయిస్తారని దీని ద్వారా ఎప్పటికప్పుడు అర్జీ పరిష్కార స్థితిగతుల గురించి ఐవిఆర్ఎస్, ఎస్ఎంఎస్ ద్వారా అర్జీదారులకు అప్డేట్ అందుతుం దన్నారు. సమస్య పరిష్కారం తర్వాత ప్రభుత్వ సేవల పట్ల అర్జీదారుడు అభిప్రాయాన్ని తెలపాలన్నారు.అనేక సమస్యలకు అత్యున్నత స్థాయిలో పరిష్కారం ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియకు ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లు తో పాటు ప్రత్యక్షంగా ముఖ్యమంత్రి వర్యుల కార్యాలయం పర్యవేక్షిస్తుం దన్నారు. ప్రతి ఆలోచన ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తూ లంచాలు వివక్షత లేని సమాజం కోసం పాటుపడుతుం దన్నారు. స్పందనకు మెరుగైన ప్రత్యామ్నాయ కార్యక్రమం జగనన్నకు చెబుదాం అన్నారు. వ్యక్తిగత ఫిర్యాదులను సాధ్యమైనంత ఉత్తమమైన రీతిలో పరిష్కరించే హెల్ప్ లైన్ గురించి అవగాహన పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ, శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్, పి గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం, జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్, అదనపు ఎస్పి కే లతా మాధురి, హితకారిణి సమాజం అధ్యక్షురాలు కాశీ బాల మునికుమారి, రాష్ట్ర దృశ్యకళల అకాడమీ చైర్మన్ కె సత్య శైలజ, పురపాలక సంఘ అధ్యక్షురాలు రెడ్డి సత్య నాగేంద్రమణి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ ఖాదర్, ఎంపీపీ కే భాగ్యలక్ష్మి వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పంట నీట మునిగిన రైతులకు పరిహారం ఇచ్చి ప్రాణాలను కాపాడండి: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ మే 9 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవల కురి సిన అకాల వర్షాల వలన దెబ్బతిన్న పంట పొలాలకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలంటూ మాజీ ఎ మ్మె ల్యే తంగిరాల సౌమ్య తెదేపా నేతలువినూత్న రీతిలో మెడకు ఉరితాడు బిగించి స్థానిక ఆర్డిఓకార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారుఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ గత 15 రోజులుగా అకా ల వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో రైతు లు పంట నష్ట పోయారన్నారుముఖ్యంగా వరి,మామి డి,మిరప,మొక్కజొన్న,మినుము ,పసుపు రైతులు తీ వ్రంగా నష్టపోయారన్నారుఇంత వరకు అధికారులు కానీ అధికార పార్టీ ఎమ్మెల్యేలు కానీ మంత్రులు ఒక్క రూ కూడా కనీసం ఒక్క ఎకరాన్ని సందర్శించింది లేద న్నారుఇవాళ వైసీపీ నాయకులు గొప్పగా చెప్పుకునే రైతు భరోసా కేంద్రాలు అన్నీ బోగస్ కేంద్రాలుగా మా రిపోయాయన్నారు అన్ని నియోజకవర్గాల్లో మండలా ల్లో గ్రామాల్లో దెబ్బతిన్న పంటలు ప్రభుత్వం కొనుగో లు చేయాలన్నారురైతుకు పంట నష్టం వెంటనే ఇ వ్వాలని డిమాండ్ చేశారు.

## నవరత్నాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు మే 9 ప్రజా పాలన ప్రతినిధి: మండలం లోని పెద్దాపురం గ్రామంలో గడపగడపకు -మన ప్రభు త్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావుప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరి స్తూ - ప్రజల సమస్యలను రు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలు గు దేశం పార్టీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయు డు అవినీతి, దోపిడి యే లక్ష్యంగా పనిచేశారని, చం ద్రబాబు నాయుడు అవినీతి పాలనతో రాష్ట్రం సర్వ నాశనం అయిందన్నారు. కానీ నేడు వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అవినీతికి తావు లే కుండా పలు సంక్షేమ పథకాలతో పాటు ప్రజా ప్రయో జనాల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ విశ్వసనీయతకు మారుపేరుగా పాలన సాగిస్తు న్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రె డ్డికే చెందుతుందని , రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని తన సొంత కుటుంబంగా భావిస్తూ -అందరి సంక్షేమం ,అభ్యున్నతికై వైయస్ జగన్ కృషి చేస్తున్నారని తెలి పారు. సచివాలయ -వాలంటీర్ వ్యవస్థలను ప్రవేశపె ట్టి ప్రభుత్వ పథకాలను ఇంటి ముంగిటకే అందిస్తు న్నారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిప్పు లపల్లి శాంతమ్మ, ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, దేవస్థానం కమి టీ చైర్మన్ బొజ్జ అనురాధ, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జగనన్నకు చెబుదాం అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈరోజు ప్రారంభించారని దానిని అందరూ వినియోగించుకోవాలని వై యస్ ఆర్ సి పీ సీనియర్ నేత ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో శాసన సభ్యులు జ్యోతుల చంటిబాబు గారితో కలసి ఆయన పాల్గొన్నారు. జగన్మోహన్ రెడ్డి గారి లైవ్ ప్రోగ్రాంను వీక్షించారు. ఈ కార్యక్రమంలో రఘురామ్ మాట్లాడుతూ నవరత్నాల పేరుతో సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించడంతో పాటు అవి అందుతున్న తీరు తెలుసుకోవడానికి గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా తెలుసుకోవడంతో పాటు ఇప్పుడు జగన్ గారు ఈ సమస్యలను నేరుగా తెలుసు కోవడం కోసం 1902 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారు అన్నారు. సంక్షేమ పథకాలు అందడంతో ఇబ్బందులు ఈ జగనన్నకు చెపుదాం 1902 ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. మొబైల్ యాప్ ద్వారా పిర్యాదు చేసిన సమస్య ఏ స్థాయిలో పరిష్కార మార్గంలో ఉందో మన ఫోన్ లోనే చుసుకోవచ్చు అన్నారు. ఇప్పటి వరకు కలెక్టర్ స్థాయి నుండి స్పందన ద్వారా పరిష్కరిస్తోంటే ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అన్ని ప్రభుత్వం డిపార్ట్మెంట్ లకు చెందిన సమస్యలు పరిష్కరించానున్నారు. అందరూ ఈ కార్యక్రమం ఉపయోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గోలపల్లి శ్రీను, చెరుకూరి జయరాజ్,ఆకుల శ్రీధర్,వైసీపీ నాయకులు కిలపర్తి వీరబాబు,పచిపులుసు వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## మత్స్యకారుల అభ్యున్నతికి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



కంచికచర్ల మే 9 ప్రజాపాలన ప్రతినిధి.మత్స్యకారుల అభ్యున్నతి కి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని విధాల కృషి చేస్తున్నారని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అన్నారుపట్టణంలోని మత్స్యశాఖ ఏడి కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘ సభ్యులకు ప్రభుత్వం నుండి సబ్సిడీ పై మంజూరైన ద్విచక్ర వాహనాలను లబ్ధిదారులకు ఎ మ్మెల్యే అందజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్ర భుత్వం లో మత్స్యకారుల అభ్యున్నతికి కృషి చేస్తు న్నారని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మత్స్యకారులు వినియోగించుకోవాలని కోరా రు. చేపల వేట విక్రయమే జీవనాధారంగా బతుకు తున్న మత్స్యకారుల జీవన ప్రమాణ స్థాయిని పెం చే లా, వారికి ఆర్థిక తోడ్పాటు అందించేలా వైయస్ జగ న్ ప్రభుత్వం మత్స్యకారులకు సబ్సిడీపై వాహనా ల ను, ఐస్ బాక్సులను, ఫిష్ ఆంధ్ర నాలుగు చక్రాల వాహనాలను, వేట పనిముట్లను, పరికరాలను అందజే స్తున్నట్లు చెప్పారు.మత్స్యకార సహకార సంఘాల్లో సభ్యులైన జాలర్లు, మత్స్యశాఖ నుంచి లైసెన్సు పొం దిన మత్స్యకారులు ఎవరైనా అర్హులు ఉంటే సబ్సిడీ వాహనాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి, ఎంపీటీ సీ నన్నపనేని నరసింహారావు, వేల్పుల శ్రీనివాసరావు, మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం అంచనా వేసి త్వరితగతిన పరిహారం అందించాలి: వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 9మంగళవారం స్థానిక తాశీల్ధార్ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ వెళ్లి బాపట్ల తాశీల్ధార్ సిహెచ్ సుధారాణి కి మెమొరాండం అందజేశారు.ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో గత పది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో 4 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోజుల తరబడి కురుస్తున్న భారీ వర్షాలతో కోస్తా, రాయలసీమ జిల్లాల్లో పంటలు నీటిలో నాని నష్ట తీవ్రత రోజురోజుకూ పెరుగుతోందన్నారు.ధాన్యంతో పాటు మిరప, మొక్కజొన్న,పసుపు, శనగ, వేరుశనగ, మామిడి, అరటి, ఇతర ఉద్యాన పంటలు బొప్పాయి, నిమ్మ, దానిమ్మ, బత్తాయి దెబ్బతిని రైతులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నారు. వర్షాలతో మాగాళ్లలో నీరు నిలవడంతో ధాన్యాన్ని పొలం నుంచి రోడ్డుపైకి చేర్చేందుకు రైతులు అధికమొత్తం ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.పంట నష్టం అంచనా వేసి త్వరితగతిన పరిహారం అందించాలి.అకాల వర్షాలకు దెబ్బతిన్న, రంగుమారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. రబీ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు.నాణ్యత కోల్పోయిన వివిధ పంటలను కూడా కొనుగోలు చేయాలి.నష్టపోయిన వరి, మొక్కజొన్న రైతుకు ఎకరాకు రూ.30 వేల చొప్పున పరిహారం అందజేయాలన్నారు. మిర్చి, అరటి, మామిడి రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం అందించాలి.రాయితీపై విత్తనాలు అందజేసి రైతులను ఆదుకోవాలన్నారు.పిడుగుపాటు గుర్రై మరణించిన కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమము లో తెలుగుదేశం పార్టీ రైతు నాయకులు,రాష్ట్ర నాయకులు,పార్లమెంట్ నాయకులు,బాపట్ల పట్టణ, మండల అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా మహారాణా ప్రతాప్ సింగ్ 483వ జయంతి వేడుకలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మే 9 (ప్రజాపాలన ప్రతినిధి,): బొందిలి సేవా సంఘం పల్నాడు జిల్లా బీసీ వెల్ఫేర్ జేఏసీ వారి ఆధ్వర్యంలో మహారాణా ప్రతాప్ సింగ్ 483 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక యన్.జి.హం నందు ఆంధ్రప్రదేశ్ బొందిలి సేవ సంఘం రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొందిలి శ్రీనివాస్ సింగ్ మరియుపల్నాడు జిల్లా బి.సి వెల్ఫేర్ జె.ఎ.సివారి ఆధ్వర్యంలో మహారాణాప్రతప్‌సింగ్ 483 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా నరసరావుపేట బార్ అసోసియేషన్ ఎన్నికలు లో కోశాధికారి గా ఏకగ్రీవంగా ఎన్నికైన క్షత్రి సునీల్ సింగ్ ని ఘనంగా సన్మానం చేశారు. సుమారు20 విద్యార్థులు కి నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా బి.సి వెల్ఫేర్ జె.ఎ.సి అధ్యక్షులు దేవళ్ళ వెంకటేశ్వరరావు , రాష్ట్ర బి.సి నాయకులు బత్తుల వెంకటేష్ ,డి.కె.పిరా.ఆర్.వి కోటేశ్వరరావు,చిలుకా శివా, నరసింహారావు,బొందిలి సీతారామ సింగ్ మరియు నరసరావుపేట బొందిలి సంఘంగౌరవ అధ్యక్షులు క్షత్రి పోలీసింగ్ పాల్గొన్నారు.

## 309 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట మే 9 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలో శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా 309 రో జులుగా అన్నా క్యాంటీన్,కొనసాగుతున్నది మంగ ళ వారంమాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మల్లెల గాంధీ కుమారుడైన మల్లెల శివప్రసాద్ పుట్టినరోజు, వారి కుమారుడైన మల్లెల విష్ణు శశాంక్ పుట్టినరోజు సంద ర్భంగా అదేవిధంగా వేద పద్మావతి పేరున వారి కు మారుడైన వేదా జయకృష్ణ వితరణతో అన్న క్యాంటీ న్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు. ముందుగా కేక్ కట్ చేసి మల్లెల శివప్రసాద్ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం సాయి ప్రసాద్, శ్రీరాం చిన్నబాబు, మైనేని రాధాకృష్ణ, మల్లెల శివప్రసాద్, కళ్యాణం కృష్ణారావు, శ్రీరాం నిహార్, సా మినేని మనోహర్, పద్మనాభుని కుటుంబరావు ఆధ్వ ర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్త వైకుం ఠరావు, గెల్లా వైకుంఠేశ్వరరావు, కొల్లి సాయి చందు, షే క్ ఇంతియాజ్, పితాని హరినాథ్, మల్లెల జానకిరామ్, ఈగ వెంకటేశ్వర్లు, షేక్ ఉమ్మర్, ఎం శ్రీనివాస్ రావు, సూరా సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ పై ఫిర్యాదు

ప్రజా పాలన బాపట్ల రూరల్ మే 9:బాపట్ల జిల్లా ది:08-05-2023న



రాత్రి 8 గంటల సమయంలో మా స్వంత గ్రామమైన ముత్తాయిపాలెం అడ్డ రోడ్డు దగ్గర ఆగి మా ఆటోలో కూర్చోనియుండగా, పోలీస్ వారి జీపు వచ్చి ఆగి మా వద్దకు వచ్చి మీరు మందు తాగుతున్నారు అని జీపు పక్కన ఉంది రండి అంటూ ముగ్గురు కానిస్టేబుల్స్ అన్నారు. అయితే మేము మందు తాగడం లేదండి మా స్వంత గ్రామాలకు మేము ఇంటికి వెళ్ళుచున్నాము అని చెప్పినాము. అయినను ముగ్గురు కానిస్టేబుల్స్ లో ఒక కానిస్టేబుల్ అయినటువంటి మొగదారయ్య దురుసుగా ప్రవర్తించి, నా కొడకల్లారా స్టేషన్ కు తీసుకువెళ్లి లోపల పడేసి కోటింగ్ ఇస్తాము అంటూ బూతులు తిడుతూ, చేతిమీద తన వద్ద ఉన్న లాఠీ కర్రతో బలంగా కొట్టినాడు. వయసులో పెద్దవాళ్ళము అని కనికరము లేకుండా బలవంతంగా ఈడ్చుకుంటూ జీపు ఎక్కించి నన్ను భయభ్రాంతులకు గురి చేసినాడు. పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి మాచే సంతకాలు బలవంతంగా చేయించు కోని భయపెట్టి పంపించినారు. సదరు కానిస్టేబుల్ పై తగు చర్యలు తీసుకోవాలని శంకరరావు కంప్లైంట్ చేయటం జరిగినది.

## ఎం.ఎం.యస్. యాప్ రద్దు చేయాలి..

### పాత పద్ధతిలోనే వేతనాలు ఇవ్వాలి



రాజుపాలెం, మే 9:ప్రజాపాలన ప్రతినిధి: ఉపాధి హామీ కూలీలకు పాత పద్ధతిలోనే వేతనాలు చెల్లించాలని, నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త యాప్ విధానాన్ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వర రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల వద్దకు యాత్రల కార్యక్రమంలో భాగంగా ఆయన ఈరోజు రాజుపాలెం మండలంలోని మొక్కపాడు, బ్రాహ్మణపల్లి, రాజుపాలెం, గణపవరం గ్రామాలలోని పని ప్రదేశాలను. సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల ఫలితంగానే ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టబడిందని, గత పది పదిహేను సంవత్సరాలుగా ఈ పథకాన్ని మరింత మెరుగుపరచడం కోసం తమ సంఘం కృషి చేసిందని తెలిపారు. ఈ పథకం వల్ల వలసలు తగ్గాయని గ్రామీణ పేదలకు ఎంతో ఉపశమనం కలిగిందని పేర్కొన్నారు. కానీ కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంలో నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ప్రవేశపెట్టి పథకం మొత్తాన్ని కేంద్రం తన గుప్పిట్లోకి తీసుకుంటున్నదని, దీని అమలులో రాష్ట్ర ప్రభుత్వాలకు పాత్ర లేకుండా చేస్తున్నదని ఆయన విమర్శించారు. రెండు పూటల పని పద్ధతికి వ్యతిరేకంగా, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, సైట్ సూపర్వైజర్లకు వేతనాలు చెల్లించాలని, మంచినీళ్లకు పనిముట్లకు అలవెన్స్ ఇవ్వాలని, స్లిప్పులు ఇవ్వాలని ఎన్ఎంఎంఎస్ యాప్ రద్దు చేయాలని, తదితర డిమాండ్ల సాధన కోసం ఈ నెల 22వ తేదీ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయకర్త మెట్టు పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ఎమ్మెల్యే చంటిబాబు కి తెదేపా మాజీ ఎమ్మెల్యే నెహ్రూ సెల్ఫీ ఛాలెంజ్!

### మల్లవరం లిఫ్ట్ ఇరిగేషన్ ఇంతేనా?



గోకవరం ప్రజా పాలన మే 8 :అధికార పార్టీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు కు మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. మాజీ శాసనసభ్యులు తన తెదేపా ప్రభుత్వం పాలనలో గోకవరం మండలం మల్లవరం గ్రామంలో రూ 132 కోట్ల రూపాయల నిధుల మంజూరుతో 30% పనులు పూర్తి చేసిన మల్లవరం ఎత్తిపోతల పథకం పనులకు సంబంధించిన మెటీరియల్స్ ముందు దిగిన సెల్ఫీ తీసుకుని పత్రికలకు పంపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్‌సిపి) నాలుగేళ్ల పాలనలో మల్లవరం



ఎత్తిపోతల పథకం పనులు ఎంత వరకు పూర్తి చేశారో సెల్ఫీలను పోస్ట్ చేయాలని చంటిబాబుకి నెహ్రూ సవాల్ విసిరారు. తెలుగు దేశం పార్టీ పాలనలో 30% పనులు పూర్తి చేసిన మల్లవరం ఎత్తిపోతల పథకం పనులను వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి నిర్వీర్యం చేసిన ఘనత స్థానిక శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబుకి, ఈ అసమర్థుడు జగన్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

## వేసవిశిక్షణ శిబిరంలో ఆసక్తిగా పుస్తకపఠనం



నరసాపురం, మే 9 (ప్రజాపాలన ప్రతినిధి) : వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని ప్రథమశ్రేణి శాఖ గ్రంథాలయంలో బాల బాలికలచే పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో బాలబాలికలు కార్యక్రమంలో పాల్గొని ఆసక్తితో పుస్తక పఠనం చేశారు. అనంతరం బాల బాలికలను మూడు సెక్షన్లుగా విభజించి వారికి కథలు చెప్పడం, వారిచేత చెప్పించడం , పద్యాలు, రైమ్స్ మోటివేషనల్ క్లాసు, గణితములో మెలకువలు, మెడిటేషన్ క్లాసులు, ధ్యానం ,యోగా క్లాసులు నిర్వహించారు. మునిసిపల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే వెంకటేశ్వరావు, సుధీర్ మోహన్, సూర్యంబాబు, భట్టిప్రోలు సత్యనారాయణ, మోటివేషనల్ స్పీకర్ నాగశ్రీ రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు. విద్యార్థులలో నేర్చుకునే తత్వం ఎలాఉండాలి ఏ లక్షణాలు కలిగి ఉండాలి, మనలో ఉన్న శక్తి యుక్తులను ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులు పాటించవలసిన నియమాలు, క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ వేసవి శిక్షణ శిబిరంలో పెద్ద సంఖ్యలో బాలబాలికలు పాల్గొంటున్నారని జూన్ 11వ తేది వరకు జరిగే శిక్షణ తరగతులలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనవలసిందిగా గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కే.జే ఎస్.ఎల్ కుమారి కోరారు.

# ఆ 'పూర్వ' కలయిక ... అద్వితీయ వేడుక



గోకవరం ప్రజా పాలన మే 9గోకవరం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోటీనేజ్ లో దూరమై... యువతరంలో కలుసుకున్నారు ఇదేదో సినిమా డైలాగులు కాదు ... మధుర క్షణాలను నెమరేసుకున్న బాల్య మిత్రులు... చదువుకున్న పాఠశాలలో 20 ఏళ్ల తర్వాత కలిసి వేడుకలు ... గురువులకు సన్మానాలు ... జ్ఞాపికలు ... ఇరవై ఏళ్ల కిందట వారంతా కలిసి ఒకే పాఠశాలలో చదివారు. తరువాత ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. ఆదివారం మళ్లీ అదే పాఠశాలలో కలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. మరుపురాని మధుర క్షణాలను గుర్తుచేసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. గురువుల్ని సన్మానించి పాదాభివందనం చేశారు. ఈ అపూర్వ కలయిక గోకవరం మండలం రంపయర్రంపాలెం గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చోటుచేసుకుంది. 2003 బిబి 2004 లో విద్యార్థులు ఆదివారం కలుసుకుని వేడుకలు చేసుకోవడంలో కొంతమంది ప్రధాన భూమిక పోషించారు. భారతీయ సంస్కృతిలో గురువులకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. దీన్ని తూచా తప్పకుండా పాటించిన విద్యార్థులు ఆదర్శప్రాయులని కొనియాడారు. ప్రతి ఒక్కరు మాతృభాషపై మక్కువ పెంచుకోవాలని కోరారు. దేశభాషలందు తెలుగులెస్స అనే నానుడిని నిజం చేయాలన్నారు. ఆనాటి గురువులు మాట్లాడుతూ గురుశిష్యుల బంధం గొప్పదని, దీన్ని విస్మరించకుండా పూర్వ విద్యార్థులు గురువుల్ని ఆహ్వానించి సన్మానించడం గొప్ప విశేషమన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమన్నారు. విద్య ప్రాధాన్యాన్ని తెలుసుకుని ప్రస్తుత విద్యార్థులు విద్యనభ్యసించాలన్నారు. పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా గురువుల్ని సన్మానించి, జాపికలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో వేంకటేశ్వర మాస్టర్.(%్గా.ా%). సుబ్రమణ్యం మాస్టర్ (కోరుకొండ), శ్రీ రంగ లక్ష్మి (రాజమండ్రి), శివ ప్రసాద్, పద్మావతి, నారాయణ మాస్టర్ (జీవశాస్త్రం). కురువెళ్ల కృష్ణ అర్జున్ (టీచర్) , విద్యార్థులు దేగాల వీర రాజు, కాళ్ల శ్రీను .కసిరెడ్డి రామ దుర్గ. యర్ర చక్రధర్ .జల్లురి వెంకటేష్, బరుసు కాశీ, ఉంగరాల రాంబాబు, మృంగ రాజు, వాసవి, పుష్ప లత, నవనాసి కనక దుర్గ, నాగ సుధ, భూదేవి.నాగ దేవి.గీత . అమ్మజి. ఝాన్సీ రాణి, శిరీష, అశ్విని.దేవి. అచుత్ లక్ష్మి, వెంకట సూర్య కుమారి, రామలక్ష్మి . కుమారి. వెంకట లక్ష్మీ .దుర్గ, 80 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

**చాలా ఆనందంగా ఉంది**

అప్పటి గురువుల్ని, విద్యార్థుల్ని కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. రంపయర్రంపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకున్నాం . గురువుల్ని సన్మానించడం అదృష్టంగా భావి స్తున్నాం. గురువుల్ని సన్మానించాలని స్నేహితులతో కలసి చర్చించాం. అందరూ సహకరించి విజయవంతం చేశారు. చదువుకున్న పాఠశాల కు ఏదో ఒక విధంగా సాయం అందిస్తాం. ప్ర తి ఒక్కరు చదువుకోవాలి. అప్పట్లో ఎంతో కష్టపడి చదువుకున్నాం. విద్యతో అభివృద్ధి సాధిం చవచ్చు : నవనాసి కనక దుర్గ.

## డబ్ల్యూ ఎఫ్ ఐ అధ్యక్ష పదవి నుండి బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరత్ సింగ్ ను తక్షణమే తొలగించాలి




పల్నాడు జిల్లా నరసరావుపేట మే 9 (ప్రజా పాలన ప్రతినిధి ): ఏఐటీయూసీజాతీయ సమితి పిలుపులో భాగంగా పల్నాడు జిల్లా నరసరావుపేట లో డబ్ల్యూ ఎఫ్ ఐఅధ్యక్ష పదవి నుండి బ్రిజూ భూషణ్ చరణ్ సింగ్ ను తొలగించాలి ఏఐటీయూసీ పల్నాడు జిల్లా కన్వీనర్ కాసా రాంబాబుడిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.రెజ్లింగ్ మహిళా క్రీడాకారుల పై లాఠీచార్జి కి పాల్పడడం సిగ్గు చేటు.లిమహిళలను వేధిస్తున్న బీజేపీ నాయకులను కాపాడుతున్న మోడీ.బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది.లిలిడబ్ల్యూ ఎఫ్ ఐ అధ్యక్షుడు పదవి నుంచి బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ను తక్షణమే తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఈ సందర్భంగా కాసా రాంబాబు మాట్లాడుతూ క్రీడాకారులను లైంగికంగా వేదిపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా క్రీడాకారులు పట్ల పోలీసులు లాఠీచార్జి కి పాల్పడడం సిగ్గుచేటు అని ఆయన అవేదన వ్యక్తం చేశారు.లిలిబిజెపి మాటలు దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉన్నాయని, ఒక ప్రక్క "బేటి పడావో, బేటి బచావో" అంటూనే మరొక వైపు పాలనలో చూస్తే మహిళలకు రక్షణ కల్పించడంలో చిత్తశుద్ధి చూపించడం లేదని, కుస్తీ పోటీలలో మల్లహోధులుగా దృఢంగా వున్న రెజ్లిస్ మహిళలకే రక్షణ లేకపోతే ఇక సాధారణ మహిళలకు రక్షణ ఎలా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ పురవీధుల్లో దాదాపు నాలుగు నెలల నుంచి రెజ్లర్స్ మహిళలపై లైంగిక వేధింపులకు గురిచేస్తున్న బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్ వలన లైంగిక వేధింపులకు గురయ్యామని ఫిర్యాదు చేసి అనేక రూపాలలో ఆందోళనలు చేస్తూ చర్యలు తీసుకోవాలని పోరాటం చేస్తున్న వారి కంప్లైంట్ పై ఎటువంటి చర్యలు తీసుకోక పోగా, మళ్లీ అతనిని, కుటుంబ సభ్యుని మరలా జాతీయ రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా కొనసాగించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని చెప్తున్న బిజెపి ప్రభుత్వాన్ని మేము అడుగుతున్నాం.మహిళలకు రక్షణ ఎక్కడ ఉంది, బిల్కీస్ బానో కేసులో దోషుల్ని బయటికి తీసుకొచ్చి దండలు వేసి సత్కరించారు,అత్రాస్ కేసులో దోషులకు శిక్ష పడకుండా చేశారు, ఉన్నావో ఘటనలో దోషులకు అండగా నిలిచారు,మహిళలపై అత్యాచారాలు జరిగిన పలుచోట్ల నిందితులు బిజెపి వాళ్లేనని తెలిసి కూడా వాళ్ళను రక్షించడానికి ప్రయత్నం చేస్తా ఉన్నారు తప్ప దోషులను శిక్షించటానికి ప్రయత్నాలు చేయడంలో చిత్త శుద్ధి లేదని తేటతెల్లమైన సంఘటనలు అనేక రాష్ట్రాల్లో జరుగుతున్నాయన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గౌస్ శంసుంగ్ హుస్సేన్ రాంబాబు గురవయ్య నరేష్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలుమే 9ప్రజాపాలన ప్రతినిధి:మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు డౌన్ సెంటర్ జే.జి.యం మందిరం ఆవరణలో జే.జి.యం, ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ వారి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ డాక్టర్స్ చే ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, సామినేని ఉదయ భానుప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆర్థిక స్థోమత లేక వైద్యం కోసం తీవ్ర ఇబ్బం దులు పడుతున్న ప్రజలకు ఇలాంటి ఉచిత మెగా వై ద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. గతంలో ఈ ఆశ్రయం వారు అనేక సేవలను అందించారని తెలిపారు.నేడు ఈ శిబిరం నందు ఉచి తంగా బిపి, షుగరు, కంటి పరీక్షలు, కంటి అద్దాలు దం త పరీక్షలు వివిధ రకాల జబ్బులు గుండె సంబంధిత ఈసీజీ, జ్వరాలు కాళ్లు నడుము నొప్పులు అన్నిటిని పరీక్షలు నిర్వహిస్తారు అనంతరం అవసరమైన వా రికి ఎక్సరే స్కానింగ్ ఉచితంగా ఒక్క రూపాయి ఖ ర్చులేకుండా టెస్ట్ లు చేసి మందులు ఇవ్వటం గొప్ప సేవా దృక్పథం అని కొనియాడారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ సంస్థ డాక్టర్స్ జంపాల శ్రీనివాస్, రవితేజ, అజిత్, పాస్టర్ జోసెఫ్ పాల్, పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, మండల పార్టీ అధ్యక్షులు వూట్ల నాగే శ్వ రరావు,రాష్ట్ర సీనియర్ నాయకులు వేల్పుల రవికు మార్, నాయకులు పిడికిటి కోటేశ్వరరావు, బరిగేల నాగరాజు, పెనుగంచిప్రోలు మండల సమైక్య అధ్య క్షురాలు కాకాని పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# దారి తప్పుతున్న ప్రగతి రథం!

## కాలం చెల్లిన బస్సులతోనే ఆర్టీసీ కాలయాపన



గోకవరం ప్రజా పాలన మే 9: పల్లె వెలుగు అనగానే ఓ అనుబంధం..ఓ ఆత్మీయత..అది మన ఇంటి వాహనమన్నంత ప్రేమ..ఊరికి బస్సు వచ్చిందంటే ఆదో ఆనందం! ఆర్టీసీ బస్సంటే అంత అభిమానం మరి! అందులో ప్రయాణిస్తే హాయిగా ఉంటుందనే నమ్మకం..ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం..సుఖమయం అని బస్సు పై నినాదం నిజమేన్న విశ్వాసం..మరి..వాస్తవ పరిస్థితి అలాగే ఉందా..? ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితమేనా..? అంటే కాస్త ఆలోచించాల్సిన పరిస్థితి. జిల్లాలో ఆర్టీసీ బస్సుల పరిస్థితి చూస్తుంటే ఆ బస్సెక్కాలంటే కొంచెం ఆందోళన చెందాల్సిన దుస్థితి. బస్సులకు టైర్లు పెలిపోయి, బ్రేక్‌లు ఫెయిల్ అవుతూ..వరుస ప్రమాదాలతో ప్రగతి రథాలు దారితప్పుతూ ప్రయాణీకుల ప్రాణాల మీదకు తెస్తున్నాయి.డొక్కు బస్సు అంటున్న ప్రయాణికులు ఏజెన్సీ ముఖద్వారం మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో బస్సు పంచర్ కావడంతో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రధాన రహదారిపై రంపచోడవరం నుండి ప్రయాణికులతో గోకవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వైపు వెళుతున్న బస్సు భారీ శబ్దంతో టైర్ పంచర్ అవ్వడంతో పెను ప్రమాదం తప్పింది. ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన ప్రయాణికులు వాహనదారులు. ప్రధాన రహదారి మధ్యలో బస్సు టైర్ పంచర్ కావడంతో కొద్దిగా సేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఆర్టీసీ సిబ్బంది టైర్ రిపేర్ పనులు కొనసాగిస్తున్న నేపథ్యంలో అక్కడున్న ప్రయాణికులు కాలం చెల్లిన బస్సులను నడుపుతున్నారని ఆర్టీసీ సిబ్బందిపై విమర్శలు గుప్పిస్తున్నారు.కొత్తబస్సులేవి..?కొత్త బస్సులు కొనుగోలు చేసే పరిస్థితిలో ఆర్టీసీ సంస్థ లేదు. ప్రయాణీకులకు సరిపడా బస్సులు నడిపేందుకు అద్దె బస్సులు వినియోగిస్తున్నారు తప్ప.. కొత్త బస్సులు కొనడం లేదు. పెరుగుతున్న ప్రయాణీకుల అవసరాలకు అనుగుణంగా బస్సులు లేకపోవడంతో.. కాలం చెల్లిన బస్సులనే వినియోగిస్తున్నారు. ఈ బస్సులు మరీ అధ్వాన్నంగా ఉంటున్నాయి. పైన చూడటానికి అందంగా ఉండే విధంగా రంగులు వేసి రోడ్డెక్కిస్తున్నారు. రోడ్డు ఎక్కిన బస్సు గమ్యస్థానాలకు చేరేంత వరకు కూడా నమ్మకం లేని పరిస్థితి. బ్రేక్‌లు ఫెయిల్ కావడం, స్టీరింగ్‌లు స్టక్ అవడం, కిటికీలు లేకపోవడం, డోర్లు సరిగా పడకపోవడం వంటి సమస్యలతో పల్లె వెలుగు బస్సులు రోడ్డు ఎక్కుతున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు హడావుడి చేసే అధికారులు ఆ తరువాత ఆ ఊసే పట్టించుకోవడం లేదని ప్రయాణీకులు బహిర్గతం గానే ఆరోపిస్తున్నారు. మరో వైపు జిల్లాలో ప్రధాన దారులన్నీ దారుణంగా పాడయ్యాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎక్కడ చూసినా గుంతలే దర్శనమిస్తున్నాయి. దీంతో గుంతల రోడ్లల్లోనే బస్సులు తిరుగుతుండటంతో బ్రేక్‌లు ఫెయిలవ్వడం, గేర్లు పడకపోవడం, తదితర సమస్యలు ఎదురవుతున్నాయి. నిత్యం ఎక్కడో ఒక చోట ఏదో ఒక సమస్యతో ఒక బస్సు రోడ్డుమీద ఆగిపోతుందంటే ఇవే కారణాలు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజా రవాణాకు ఉపయోగించే బస్సులు పూర్తి ఫిట్‌గా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు.


## రైతుల సమస్యలపై తాసిల్దార్ కు వినతి పత్రం అంద జేసిన మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట మే 9 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవల కా లంలో కురిసిన అకాల వర్షాలకు గాను రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయారని ఈ రైతులను ప్రభుత్వం తక్షణమే అన్ని రకాలుగా ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య స్థానిక తాసిల్దార్ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు రైతు బారోసా, పంట నష్ట ప రిహారం, సున్నావడ్డీ రుణాలు, ధాన్యం కొనుగోళ్లలోప్ర భుత్వం వై ఫల్యం చెందారన్నారు రైతు భరోసాను దగా చేశారన్నారు మోటార్లకు మీటర్లు పెడుతూరైతు మెడకుఉరితాడు బిగిస్తున్నారని ఎద్దేవా చేశారు మూ డు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, 4 వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తామని ఎన్నికలకు ముందు రైతుల కిచ్చిన హామీలు మై మరిపించార న్నారు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధాన్యం బకాయి లు పెట్టి రైతులకు సకాలంలోడబ్బు చెల్లించ కుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు కోత కోయని పంటలకే పరిహారమని ప్రభుత్వ కార్యదర్శి గోపా ల కృష్ణ ద్వివేది ప్రకటన రైతుల ఆశలపై నీళ్లు చల్లిన ద న్నారుప్రభుత్వ నిబంధనలు సడలించి తడిసి రంగు మారిన ధాన్యం మొక్కజొన్నలను వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీ నర్ ముల్లంగి రామ కృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహా రావు, కానూరి కిషోర్ బాబు, చెరుకూరి శివరాం, కీసర సైదులు, షేక్ ఇంతియాజ్, ఇస్లావత్ జ్వాలా తదిత రు లు పాల్గొన్నారు.




## ఆసక్తిగా మారిన "బేబీ" ది పోస్టర్..!




ప్రస్తుతం టాలీవుడ్ యూత్ లో మంచి ఆసక్తిగా ఉన్న పలు చిత్రాల్లో మంచి బజ్ తో ఉన్న చిత్రం "బేబీ" కూడా ఒకటి. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో హీరోయిన్స్ ఆనంద్ దేవరకొండ మరియు వైష్ణవి లు నటించిన ఈ చిత్రాన్ని నేషనల్ అవార్డు విన్నర్ దర్శకుడు సాయి రాజేష్ తెరకెక్కించిన ఈ చిత్రం పాటలతోనే మంచి హైప్ ని అయితే నెలకొల్పుకుంది. ఫస్ట్ సింగిల్ అయితే చార్ట్ బస్టర్ కాగా రెండో సాంగ్ కూడా మంచి హిట్ కాగా ఇక మేకర్స్ అయితే మూడో సాంగ్ ని ఇంట్రెస్టింగ్ పోస్టర్ తో అనౌన్స్ చేశారు. "ప్రేమిస్తున్నా" అనే లిరిక్ తో అనౌన్స్ చేసిన ఈ పోస్టర్ మంచి ఎమోషనల్ గా కనిపిస్తుండగా. ఈ పోస్టర్ రిలీజ్ చేసిన వెంటనే ఆడియెన్స్ లో మంచి స్ట్రైకింగ్ గా మారింది. అయితే రీసెంట్ గా గత కొన్ని రోజులు కితం స్టార్ట్ అయ్యిన "ది" కాంట్రవర్సీకి కౌంటర్ గా అయితే ఈ సినిమా మేకర్స్ ఈ పోస్టర్ లో ప్రతి ఒక్కరికీ "ది" అని మెన్షన్ చెయ్యడం ఆసక్తిగా మారింది. సంగీత దర్శకుడు బుల్గానిన్ నుంచి ప్రతి ఒక్కరి పేరు కూడా ది అనే పెట్టడంతో ఇప్పుడు నెటిజన్స్ లో ఈ సాంగ్ పోస్టర్ వైరల్ గా మారింది. ఇక ఈ సాంగ్ అయితే ఈ మే 15న సాయంత్రం 4 గంటల 5 నిమిషాలకి రిలీజ్ చేస్తున్నారు.

## సెన్సార్ కంప్లీట్ చేసుకున్న నాగచైతన్య 'కస్టడీ'




అక్కినేని నాగ చైతన్య హీరోగా వెంకట్ ప్రభు దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ బైలింగువల్ మూవీ కస్టడీ. కృతి శెట్టి హీరోయిన్ గా నటించిన ఈ మూవీలో అరవింద్ స్వామి విలన్ గా నటించగా ప్రేమి విశ్వనాథ్, ప్రియమణి, రాంకీ, వెన్నెల కిషోర్, శరత్ కుమార్ తదితరులు కీలక పాత్రలు చేస్తున్నారు. ఇళయరాజా, యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్న కస్టడీ మూవీ మే 12న గ్రాండ్ గా ప్రేక్షకాభిమానుల ముందుకి రానుంది. నాగచైతన్య ఈ మూవీలో పోలీస్ కానిస్టేబుల్ పాత్ర చేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అందరినీ ఆకట్టుకుని కస్టడీ పై బాగా అంచనాలు ఏర్పరిచాయి. విషయం ఏమిటంటే ఈ మూవీ యొక్క సెన్సార్ నేడు పూర్తి కాగా దీనికి సెన్సార్ బోర్డు వారు యు / ఏ సర్టిఫికెట్ కేటాయించినట్లు తెలుస్తోంది.. ఇక తమ సినిమా అందరి అంచనాలు అందుకోవడంతో పాటు కెరీర్ పరంగా నాగచైతన్య కు మంచి బ్రేక్ ని అందిస్తుందని యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. మరి అందరిలో ఎన్నో అంచనాలు ఏర్పరిచిన కస్టడీ మూవీ ఎంత మేర ఆడియన్స్ ని ఆకట్టుకుంటుందో తెలియాలి అంటే మరొక మూడు రోజులు ఆగాల్సిందే.

# పుష్ప రాజ్ లేకుండా పుష్ప 2 షూటింగ్..!

పుష్ప 1 తో పాన్ ఇండియా వైడ్ సెన్సేషన్ సృష్టించి అల్లు అర్జున్ పుష్ప 2 తో అంతకుమించి హడావుడి చేయాలని ఫిక్స్ అయ్యాడు. సుకుమార్ డైరెక్షన్ లో వస్తున్న పుష్ప 2 సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ సినిమాకు భారీ క్రేజ్ ఏర్పడేలా చేసింది. పుష్ప 2 లేటెస్ట్ షెడ్యూల్ మారేడుమిల్లిలో జరుపుకుంటుంది. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే పుష్ప రాజ్ లేకుండానే సినిమా షూటింగ్ జరుగుతుందట. అదేంటి అనుకోవచ్చు అల్లు అర్జున్ లేకుండా ఉన్న కొన్ని సీన్స్ ని అక్కడ షూట్ చేస్తున్నారట. సుకుమార్ ఈ సినిమాను చాలా ప్రెస్టీజియస్ గా తెరకెక్కిస్తున్నారు. సినిమాపై ఆడియన్స్ పెట్టుకున్న అంచనాలను



ఏమాత్రం తగ్గకుండా సినిమా ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. అల్లు అర్జున్ మరోసారి తన నట విశ్వరూపం తో సినిమాని నెక్స్ట్ లెవెల్ లో ఉంచుతాడని అంటున్నారు. అల్లు అర్జున్ సుకుమార్ ఇద్దరు కలిసి మరోసారి తమ మ్యాజిక్ చేయాలని ఫిక్స్ అయ్యారు. పుష్ప రాజ్ మ్యాడ్ నెస్ కి నార్త్ ఆడియన్స్ ఫిదా అయ్యారు. అక్కడ మాస్ ఆడియన్స్ కు ఈ సినిమా బాగా ఎక్కేసింది. పుష్ప 2 లో ఫాహద్ ఫాజిల్ వర్సెస్ అల్లు అర్జున్ సీన్స్ ఓ రేంజ్ లో ఉంటాయని అంటున్నారు. తప్పకుండా ఈ సినిమా రిలీజ్ తర్వాత హాట్ టాపిక్ అవుతుందని చెబుతున్నారు. పుష్ప 2 ప్రతి అప్డేట్ ఫ్యాన్స్ కి కిక్ ఇస్తుంది. మరి ఈ సినిమా ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి. పుష్ప 2లో కూడా రష్మిక ఉంటుంది కానీ ఆమె పాత్ర త్వరగానే ముగుస్తుందని తెలుస్తుంది. సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం బాలీవుడ్ హీరోయిన్ ని ఫిక్స్ చేసినట్టు తెలుస్తుంది. పుష్ప 2 ఈ ఇయర్ ఎండింగ్ కి రిలీజ్ అవుతుందా లేక నెక్స్ట్ ఇయర్ సమ్మర్ రిలీజ్ అవుతుందా అన్నది తెలియాల్సి ఉంది.

# బాలయ్యతో బలగం డైరెక్టర్..?

జబర్దస్త్ కమెడియన్ గా క్రేజ్ తెచ్చుకుని సినిమాల్లో కమెడియన్ గా చేస్తూ వచ్చిన వేణు ఎల్దండి బలగం తో తన డైరెక్షన్ టాలెంట్ ఏంటో చూపించాడు. బలగం సినిమా అతను తీసిన విధానం వేణులో ఇంత గొప్ప దర్శకుడు ఉన్నాడా అనిపించింది. బలగం సినిమా విషయంలో దిల్ రాజు వేణు మీద ఎంత నమ్మకం పెట్టుకున్నాడో దాన్ని తన సినిమాతో నిరూపించుకున్నాడు. ఇక బలగం హిట్ తో వేణుతో సినిమా కు అందరూ ఆసక్తిగా ఉన్నారు. మంచి కథ ఉంటే చేద్దామని అంటున్నారు. అయితే బలగం సినిమా తర్వాత ఏకంగా నందమూరి హీరో బాలకృష్ణనే టార్గెట్ పెట్టుకున్నాడట వేణు. బాలయ్య కోసం ఒక అదిరిపోయే కథ రెడీ చేసుకున్నాడట వేణు. మాస్ కమర్షియల్ అంశాలతో పాటుగా బలగం సినిమాలో లానే ఒక సున్నితమైన ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా సినిమాలో ఉన్నాయట. ఆల్రెడీ బలగంతో హిట్ అందుకున్నాడు కాబట్టి బాలయ్య ని కలిసి కథ చెప్పగానే పాజిటివ్ గా రెస్పాండ్ అయ్యారని తెలుస్తుంది. బలగం తర్వాత వేణు చేస్తున్న ఈ సినిమాను కూడా దిల్ రాజు నిర్మిస్తారని తెలుస్తుంది. బాలకృష్ణ ప్రస్తుతం అనిల్ రావిపుడి డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా తర్వాత వేణుతోనే సినిమా ఉంటుందని అంటున్నారు. ఈ సినిమా కు సంబంధించిన ఎనౌన్స్ మెంట్ జూన్ 10న రిలీజ్ అవుతుందని తెలుస్తుంది. బాలయ్య బర్త్ డే సందర్భంగా తను చేయబోయే నెక్స్ట్ రెండు సినిమాల ఎనౌన్స్ మెంట్ ఆరోజు వస్తుందట. బాలకృష్ణ వీర సింహా రెడ్డి హిట్ కాగా ఆ తర్వాత రాబోతున్న అనిల్ రావిపుడి సినిమా కూడా క్రేజీగా ఉండబోతుందని అర్థమవుతుంది.



ఈ సినిమా విషయంలో బాలకృష్ణ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారని తెలుస్తుంది. ఈ టైం లో వేణుతో సినిమా కూడా పడితే బాలయ్య ఖాతాలో మరో సెన్సేషనల్ హిట్ పడినట్టే లెక్క. వేణు లాంటి చిన్న డైరెక్టర్ కి బాలయ్య ఓకే చెబితే మాత్రం ఈ కాంబో సంథింగ్ స్పెషల్ గా ఉంటుందని చెప్పొచ్చు.

# మహేష్ షుగర్ ఫ్యాక్టరీ కథ ఏమైంది..?

కొన్ని క్రేజీ కాంబినేషన్స్ డిస్కషన్ స్టేజ్ లోనే సూపర్ హైప్ క్రియేట్ చేస్తాయి. అర్జున్ రెడ్డి తో ట్రెండ్ సెట్ చేసిన డైరెక్టర్ సందీప్ వంగా టాలెంట్ గుర్తించిన స్టార్స్ అతనితో సినిమాలు చేయాలని అనుకున్నారు. ఈ క్రమంలో మహేష్ చరణ్ లాంటి వారు సందీప్ తో సినిమా చేయడానికి ఆసక్తి చూపించారు. మహేష్ తో అయితే సందీప్ వంగ సినిమా చేస్తున్నాడని.. ఆ సినిమా టైటిల్ కూడా ఒకటి బయట వినిపించింది. షుగర్ ఫ్యాక్టరీ అంటూ టైటిల్ తో మహేష్ సందీప్ వంగ సినిమా అంటూ అప్పట్లో వార్తలు వచ్చాయి. ఏమైందో ఏమో కానీ ఆ షుగర్ ఫ్యాక్టరీ సినిమా నుంచి ఎలాంటి అప్డేట్ రాలేదు.



ప్రస్తుతం బాలీవుడ్ లో రణ్ బీర్ కపూర్ తో సినిమా చేస్తున్న సందీప్ వంగ ఆ తర్వాత అల్లు అర్జున్ తో సినిమా ఫిక్స్ చేసుకున్నాడు. ఈ సినిమా విషయంలో బన్నీ ఫ్యాన్స్ చాలా ఎగ్జైటెడ్ గా ఉన్నారు. యానిమల్ తో కూడా తన మ్యాడ్నెస్ ఏంటో చూపించబోతున్న సందీప్ వంగ అల్లు అర్జున్ తో సినిమా ఓ రేంజ్ లో ఉంటుందని అంటున్నారు. అయితే అల్లు అర్జున్ కన్నా ముందు ప్రభాస్ తో స్పిరిట్ చేయాల్సి ఉంది. ఈ రెండు సినిమాలు చేశాక కానీ మహేష్ తో సందీప్ వంగా సినిమా ఉంటుందని చెప్పొచ్చు. ప్రస్తుతం మహేష్ త్రివిక్రమ్ డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా తర్వాత రాజమౌళి సినిమా కోసం డేట్స్ ఇచ్చేశాడు. ఎలా లేదన్నా జక్కన్న సినిమా అంటే రెండు మూడేళ్లు పక్కా కాబట్టి ఆ తర్వాతే సందీప్ వంగాతో మహేష్ సినిమా ఉంటుందని చెప్పొచ్చు. మహేష్ సినిమాల లైనప్ చూసి సూపర్ స్టార్ ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు. రాబోయే సినిమాలతో మహేష్ పాన్ ఇండియా కాదు వరల్డ్ వైడ్ గా తన సత్తా చాటుతాడని చెప్పొచ్చు. త్రివిక్రం డైరెక్షన్ లో మహేష్ 28వ సినిమా క్రేజీగా రాబోతుంది. ఈ సినిమాలో పూజా హెగ్డే శ్రీ లీల హీరోయిన్స్ గా నటిస్తున్నారు.

# జపాన్లో 200 రోజులతో రాజమౌళి సినిమా హవా..!



గ్లోబల్ స్టార్స్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ మరియు యంగ్ టైగర్ ఎన్టీఆర్ లు హీరోలుగా దర్శక శిఖరం ఎస్ ఎస్ రాజమౌళి తెరకెక్కించిన భారీ చిత్రం "రౌద్రం రణం రుధిరం" కోసం అందరికీ తెలిసిందే. మరి ఆస్కార్స్ వరకు కూడా వెళ్లి గెలుపొంది చరిత్ర సృష్టించింది. ఇక మన తెలుగు రాష్ట్రాల్లో అయితే ఆల్ మోస్ట్ కనుమరుగు అయ్యిపోయిన 100 రోజులు 200 రోజులు థియేట్రికల్ రన్ ని అయితే ఈ సినిమా జపాన్ దేశంలో కొనసాగిస్తూ ఉండడం అనేది మరి చాలా అరుదైన రికార్డుగా నమోదు చేసింది. ఇక ఈ చిత్రం అయితే లేటెస్ట్ గా జపాన్ లో 200 రోజుల రన్ ని ఏకంగా 102 స్క్రీన్స్ లో కంప్లీట్ చేసుకోవడం విశేషం. దీనితో ఈ సినిమా అసలు అక్కడ ఏ రేంజ్ లో హిట్ అయ్యిందో అర్థం చేసుకోవచ్చు. అలాగే ఈ సినిమా అక్కడ లక్ష 48 వేలకి పైగా ఫుట్ ఫాల్స్ ని కూడా నమోదు చేయడం జపాన్ ప్రేక్షకుల ప్రేమకి చిత్ర యూనిట్ చెప్పలేని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ చిత్రానికి ఎం ఎం కీరవాణి సంగీతం అందించగా డీవీవీ దానయ్య నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.

Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com